## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 263 శుక్రవారం, ఏప్రిల్ 25, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2





## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. జవాను వీరమరణం

జమ్మూ: జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్‌లో గురువారం చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ ప్రత్యేక విభాగం జవాను ఒకరు అసువులు బాశారు. ఉగ్రవాదుల కదలికలపై విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు డుడు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా తారసపడిన ఉగ్రమూకలు బలగాలపైకి అకస్మాత్తుగా కాల్పులకు దిగాయి. ఘటనలో హవల్దార్ ఝుంటు అలీ షేక్ నేలకొరిగారు. అనంతరం కూడా ఎదురు కాల్పులు కొనసాగాయి. ఈ సందర్భంగా బలగాలు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాయి. కాగా, గత 24 గంటల్లో చోటుచేసుకున్న మూడో ఎన్‌కౌంటర్ ఇది. బుధవారం బారాముల్లాలోని ఉడి నాలా వద్ద జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదుల హతమవ్వడం తెల్సిందే.


# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

### ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించలేని విధంగా శిక్షిస్తాం

### ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొస్తాం

### ఉగ్రవాద శేషాన్ని అంతం చేసే సమయం వచ్చింది

### ప్రధాని మోదీ హెచ్చరిక



మధుబని: పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు భూమండలంలో ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొని శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న దుష్ట శక్తులకు తగిన శిక్ష విధించక తప్పదని హెచ్చరించారు. గురువారం బిహార్‌లోని మధుబనిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ ర్యాపిడ్ రైలుతోపాటు మరికొన్ని రైళ్లను ప్రారంభించారు. జాతీయ పంచాయత్ అవార్డులు ప్రదానం చేశారు. పహల్గాం మృతులకు సంతాప సూచకంగా బహిరంగ సభలో తొలుత

(మిగతా 2వ పేజీలో)




## వీళ్లు తండ్రి చాటు బిడ్డలు అనుకున్నాను... కానీ! చంద్రబాబు

### మైండ్ సెట్ షిఫ్ట్ పుస్తకం రాసిన డాక్టర్ శరణి

### విజయవాడలో పుస్తకావిష్కరణ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా చంద్రబాబు

నమ్మకానికి సంకల్పం తోడైతే ఎటువంటి సవాళ్లనైనా అధిగమించవచ్చునని, మనిషి దృఢ సంకల్పం ఎంతలా పని చేస్తుందనడానికి ఎన్టీఆర్ జీవితమే ఒక ఉదాహరణ అని సీఎం చంద్రబాబు అన్నారు. మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ కుమార్తె శరణి రచించిన మైడ్‌సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలి కాపీని మెగాస్టార్ చిరంజీవికి అందించారు. అనంతరం శరణి అడిగిన పలు ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం ఇచ్చారు.

**నారాయణ కూతుళ్ల ఎదుగుదలను చూసి ఆశ్చర్యపోయా**

నారాయణ కూతుళ్లను ఇప్పటిదాకా చిన్నపిల్లలుగానే చూశాను. నారాయణ అంటే నాకు పరిచయమే కాదు ప్రత్యేక అభిమానం. ఉన్నత స్థితికి ఎదిగిన మిమ్మల్ని(శరణి), మీ సోదరిని చూసి ఆశ్చర్యపోయాను. తండ్రిచాటు బిడ్డల్లా నారాయణ సంస్థలను నడుపుతున్నారనుకున్నాను. కానీ మీకంటూ ఒక ఆచరణ ఉంది. 47 ఏళ్లుగా నేను చేసే సాధనలు మీరు చిన్న వయసులోనే చేస్తున్నారు. మైండ్ సెట్ అనేది నారాయణ సంస్థల్లో ఒక బ్రాండ్. ఒక సాధారణ విద్యార్థిని నారాయణ సంస్థల్లోకి పంపితే అసాధారణ విద్యార్థిగా తీర్చిదిద్ది పంపుతున్నారు. మంచి అంశాన్ని ఎంచుకుని

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల మెరుపుదాడి నేపథ్యంలో క్షీణించిన భారత్, పాక్ సత్సంబంధాలు, జమ్మూకశ్మీర్‌లో తాజా పరిస్థితి తదితరాలపై తాజా వివరాలు అందించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు గురువారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. సింధూ నదీజలాల ఒప్పందాన్ని భారత్ పక్కనబెట్టడం, సిమ్లా ఒప్పందం నుంచి పాకిస్తాన్ వైదొలగడంతో మారిన పరిణామాలపై రాష్ట్రపతి ముర్ముతో మంత్రులిద్దరూ మాట్లాడారు. రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్ భేటీ ఫొటోను రాష్ట్రపతి భవన్ కార్యాలయం తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నేతలిద్దరూ రాష్ట్రపతికి ఉగ్రదాడి సంబంధ అంశాలు, తదనంతర పరిణామాలను వివరించినట్లు తెలుస్తోంది.




## పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

### 'భారత్ సమ్మిట్%-%2025' నిర్వహణపై మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించిసదస్సులో ప్రత్యేకంగా వివరిస్తామని వెల్లడి

### మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష



హైదరాబాద్: తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను నిలిపేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు రానుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధిని,

(మిగతా 2వ పేజీలో)



## 'భూదాన్'పై సీబీఐ విచారణ!

**భూకబ్జా, అక్రమాలపై దర్యాప్తునకు సన్నద్ధత తెలియజేయాలని హైకోర్టు ఆదేశం**

**ఆరోపణలున్న వారంతా కీలక బాధ్యతల్లోని ఉన్నతాధికారులే..**

**అందుకే నాగారంలోని ఆ సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో పెడుతున్నాం**

**తదుపరి ఆదేశాలిచ్చే వరకు ఆ భూములను బదిలీ చేయొద్దు**

**ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నాం**

**పిటిషన్ ఉపసంహరణకు రిజిస్ట్రీ అంగీకరించొద్దు**

**ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు**

**విచారణ జూన్ 12కు వాయిదా**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూముల కబ్జా, అక్రమాలపై దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చడానికి సీబీఐ విచారణ జరి పించాలని హైకోర్టు నిర్ణయించింది. దీనికి సన్న ద్ధంగా ఉన్నారా? లేరా? అనే దానిపై వైఖరిని తెలియజేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా కీలక స్థానాల్లోని

(మిగతా 2వ పేజీలో)

# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

మౌనం పాటించారు. అనంతరం మోదీ కొద్దిసేపు ఆంగ్ల భాషలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడి వెనుక ఉన్న ముష్కరులందరినీ కచ్చితంగా శిక్షిస్తామని ప్రతిన బూనారు. ఇలాంటి దాడులు మన నైతిక స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవని అన్నారు. శత్రువులు కేవలం నిరాయుధ పర్యాటకులనే కాదు, మనదేశాన్ని లక్ష్యంగా చేసుకొనే సాహసానికి ఒడిగట్టారని చెప్పారు. వారిని మట్టిలో కలిపేస్తామని స్పష్టంచేశారు. దేశంలో మిగిలిన ఉన్న ఉగ్రవాద శేషాన్ని తుదముట్టించే సమయం వచ్చిందన్నారు. ఆయన ఇంకా ఏం చెప్పారంటే...

### కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం

"మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాద దాడిలో ఎంతోమంది నష్టపోయారు. కొందరు తమ కుమారులను పోగొట్టుకున్నారు. మరికొందరు తమ సోదరులను, జీవిత భాగస్వాములను కోల్పోయారు. బాధితులు దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు ముష్కరుల రాక్షసత్వానికి బలయ్యారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి దాకా దేశమంతటా ఆగ్రహావేశాలు, విచారం ఒకేలా వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దారుణాలు ఇకపై జరగడానికి వీల్లేదు. వేగవంతమైన అభివృద్ధి కావాలంటే శాంతి, భద్రతలతో కూడిన పరిస్థితులు అత్యంత కీలకం.



# పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్



హైదరాబాద్: పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు.. కోర్టులో హాజరు పరిచారు. కాగా, అనారోగ్య కారణాలు చూపెట్టడంతో షకీల్‌కి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యంగా ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో.. సాక్ష్యాలు తారుమారు చేసి తన కొడుకును రక్షించేందుకు ఆయన ప్రయత్నించారనే అభియోగాలు ప్రధానంగా ఉన్నాయి. 2023 డిసెంబర్ 23వ తేదీ రాత్రి అతివేగంగా దూసుకొచ్చిన కారు అక్కడి ట్రాఫిక్ బారికేడ్లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం కాలేదు. అయితే ఘటనపై కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు అబ్దుల్ ఆసిఫ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అయితే సీసీ కెమెరా ఫుటేజీలో అసలు సంగతి బయటపడింది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ కారును నడపగా.. అతన్ని తప్పించేందుకు షకీల్ తన ఇంటి పని మనిషి ఆసిఫ్‌పై కేసు నమోదు చేయించారు. దీంతో సాహిల్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు మార్చారు. అటుపై పరారీలో ఉన్న సాహిల్ కోసం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పై సస్పెన్షన్ వేటు పడింది కూడా.

# వీళ్లు తండ్రి చాటు బిడ్డలు అనుకున్నాను... కానీ! చంద్రబాబు

మైండ్ సెట్‌ను మార్చుకుంటే ఏదైనా సాధించగలరని అతి చిన్న వయసులోనే పుస్తకం రాసి నిరూపించిన శరణిని అభినందిస్తున్నా.

### ఎన్టీఆర్ కష్టపడి పైకొచ్చారు

చిరంజీవి ఒక సంకల్పం తీసుకుని అద్భుత నటుడు అయ్యారు. చిరంజీవి తన జీవితంలో పాజిటివ్ మైండ్‌సెట్ అభివృద్ధి చేసుకుని లక్ష్యాన్ని ఛేదించేవరకు నిరంతర కృషి చేశారు. ఎన్టీఆర్ ఉన్నంతకాలం చిరంజీవి ఒక స్థాయికి ఎదిగారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక ఆకాశమే హద్దుగా చిరంజీవి మహానటుడిగా ఎదిగారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఛాలెంజ్, సంక్షోభం వస్తాయి. ఏ రాజకీయ నాయకుడికి రానన్ని సంక్షోభాలు నాకు వచ్చాయి. వాటిని బలంగా ఎదుర్కొని పైకి వచ్చాను. గాంధీ, అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి వచ్చారు. అంబేద్కర్ అంటరాని తనం, అవమానాలు భరించి రాజ్యాంగాన్ని రాసి చిరస్థాయిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచారు.

### అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

ఆ రోజుల్లో ఐఐటీలో ఒకశాతం కూడా అడ్మిషన్స్ వచ్చేవి కావు. విద్యాసంస్థల అధినేతలను పిలిచి ఐఐటీలో మనం నెంబర్ వన్‌గా ఉండాలని చెప్పాను. తర్వాత వచ్చిన మార్పులతో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. బిట్స్ పిలానీలో 70 శాతం తెలుగువారే ఉండేవారు. ఇంతమంది ఎలా వస్తున్నారు, మార్కులు తారుమారు చేస్తున్నారేమోనని వాళ్ల సొంత వ్యవస్థతో పరీక్షలు నిర్వహించినా ఏమాత్రం తగ్గకుండా మనవాళ్లు ఎంపికయ్యారు. గతంలో సరైన టెక్నాలజీ ఉండేదికాదు. ఇప్పుడు టెక్నాలజీతో పాటు రియల్ టైం సమాచారం వచ్చింది. క్వాంటమ్ వ్యాలీ కూడా వచ్చేసింది. క్వాంటమ్ వ్యాలీ ఏంటనేది చాలా మందికి తెలీదు... ప్రస్తుతం పని చేస్తున్న కంప్యూటర్ల కంటే వెయ్యి రెట్లు వేగంగా పని చేయడమే క్వాంటమ్ వ్యాలీ. దీనిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం.

### ప్రధాని మోదీకి సంఘీభావంగా నిలబడాలి

'మైండ్ సెట్ షిఫ్ట్ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలి. మనం చేసే ఆలోచనలు, పాజిటివ్ ఆలోచనలు ఉన్నత స్థాయికి తీసుకొస్తాయి. నేను సీఎంగా ఉన్నసమయంలో చిరంజీవి కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ పెడతాను.. స్థలం ఇవ్వాలని కోరారు. సినిమాల్లో ఉండి సామాజిక సేవ కోసం మంచి ఆలోచన చేసిన మొదటి వ్యక్తి చిరంజీవి. ప్రజల్ని, విద్యార్థులను మోటివేట్ చేయడం గొప్ప కార్యక్రమం. 11 ఏళ్లుగా దేశానికి మోదీ ప్రధానిగా ఉన్నారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైంది. భారతదేశం ప్రస్తుతం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. భవిష్యత్‌లో మొదటి స్థానానికి చేరుకుంటుంది. పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. దేశం సుస్థిరంగా ముందుకెళ్లే సమయంలో అస్థిర పరిస్థితులు సృష్టించాలని దాడులకు తెగబడ్డారు. దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలి. దేశంలో అరాచకాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి సంఘీభావాన్ని తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది... అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రపంచానికి మోడల్‌గా
# తెలంగాణను చూపుతాం


ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రపంచానికి తెలియజేస్తామన్నారు. అనంతరం భారత్ సమ్మిట్ ఏర్పాట్లను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు సమీక్షించారు.

### డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో..

భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బండుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు. సదస్సు ముగింపు సమావేశంలో ప్రియాంక గాంధీ, కె.సి.వేణుగోపాల్ ప్రసంగించనున్నారు.

# 'భూదాన్'పై సీబీఐ విచారణ!

ఉన్నతాధికారులని, వారిపై ఆరోపణలు కూడా అంతే తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం చేసింది. తమ ముందున్న పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఆ మేరకు ఆర్టికల్ 226ను వినియోగించుకుని ఈ ఆదేశాలు ఇస్తున్నామని తేల్చిచెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ప్రతివాదులకు స్పష్టంచేసింది. అదీగాక, ఆరోపణల తీవ్రత దృష్ట్యా పిటిషన్ ఉపసంహరించుకునే అవకాశాన్ని పిటిషనర్‌కు ఇవ్వడం లేదని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్ ఉపసంహరించుకోవాలని భావించినా అనుమతించవద్దని రిజిస్ట్రీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. భూకబ్జాలో 26 మంది ఉన్నతాధికారులు: రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూ కబ్జాలపై ఫిబ్రవరి 16న, మార్చి 8న అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



# క్వాలిటీ కంట్రోల్ ఫెయిల్!

## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది
## సికెంట్ పైల్స్ నిర్మాణంలో లోపంతోనే బుంగలు ఏర్పడి బరాజ్ కుంగింది
## మరెన్నో బుంగలు ఏర్పడి ఉండొచ్చు.. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగొచ్చు
## సైట్ పరిశోధనలు, డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం
## అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం ఇదే తరహాలో లోపాలు
## 3 బరాజ్‌లపై అధ్యయనం చేయాలి.. ఎన్డీఎస్ఏ తుది నివేదికలో స్పష్టీకరణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్యత పర్యవేక్షణ కొరవడటంతోనే 7వ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. బరాజ్ పునాదుల(ర్యాఫ్ట్) కింద సికెంట్ పైల్స్‌ను నీళ్లను నిలువరించేలా నిర్మించడంలో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. బరాజ్‌కి ఎగువన 20%-%21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కి దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్(కటాఫ్ వాల్స్) విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్‌లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియోటెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వహణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి సంబంధించిన అంశాల్లో లోపాలున్నట్టు నిర్ధారించింది.

### రెండు నెలల కిందే కేంద్రానికి నివేదిక

నిర్మాణ లోపాలకు తోడుగా బరాజ్ కింద బుంగలు ఏర్పడి ఇసుక కొట్టుకుపోవడం, దిగువ ప్రాంతంలోని అప్రాన్ సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో 7వ బ్లాక్ కుంగిపోయి బరాజ్ పూర్తిగా నిరుపయోగంగా మారిందని కమిటీ స్పష్టం చేసింది. బరాజ్‌లోని ఇతర బ్లాకుల్లో సైతం ఇలాంటి లోపాలే ఉండవచ్చని అంచనా వేసింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు,



నిర్మాణంలో లోపాలుండటం, సమస్యలు ఉత్పన్నం కావడంతో అవి కూడా దుర్బల స్థితిలో ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మూడు బరాజ్‌లపై అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరపాలని సిఫారసు చేసింది. బరాజ్‌లపై జరిపే పరీక్షలు, పరిశోధనల ఆధారంగా వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు, డిజైన్లను రూపొందించి అమలు చేయాలని కోరింది. ఎన్డీఎస్ఏ తుది నివేదికను రెండు నెలల కిందే కేంద్రానికి సమర్పించగా, గురువారం మీడియాకి అందింది.

### నివేదికలోని ముఖ్యాంశాలు..

ఎలాంటి సైట్ ఇన్వెస్టిగేషన్లు నిర్వహించకుండానే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల లోకేషన్లు మార్చాలని హైపవర్ కమిటీ నిర్ణయం తీసుకుందని నిపుణుల కమిటీ తప్పుబట్టింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్ల తయారీ, నిర్మాణం కోసం నిర్వహించిన జియోటెక్నికల్ పరీక్షలు.. పునాదుల కింద భూగర్భంలోని వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి ఏ మాత్రం సరిపోవు. బరాజ్ 7వ బ్లాక్ కుంగడానికి కారణాలను విశ్లేంచడానికి 22 బోర్ రంధ్రాలు చేసి జియోటెక్నికల్ పరీక్షలను నిర్వహించాలని ఎన్డీఎస్ఏ ప్రతిపాదించగా, కేవలం 9 రంధ్రాలు చేసి పరీక్షలు చేశారు. దీంతో కమిటీకి అవసరమైన సమాచారం ఈ పరీక్షల ద్వారా లభించలేదు. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ మూడు బరాజ్‌లను సందర్శించి చూడగా మూడింటిలోనూ గణనీయమైన రీతిలో నిర్మాణ లోపాలు కనిపించాయి. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి సీపేజీ జరిగింది. బరాజ్‌లకి మరింత నష్టం జరగకుండా గత వర్షాకాలానికి ముందు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలతోపాటు వైఫల్యాలను నిర్ధారించడానికి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహించాలని కమిటీ సిఫారసు చేయగా, వాటిని తగిన రీతిలో చేయడంలో నీటిపారుదల శాఖ విఫలమైంది. అధ్యయన పరీక్షలకు ముందే మేడిగడ్డ బరాజ్ పునాదులకు బోర్‌హోల్ రంధ్రాలు చేసి గ్రౌటింగ్‌తో బుంగలను మూసివేయడంతో వైఫల్యానికి కారణాలు తెలిపే సాక్ష్యాధారాలకు నష్టం జరిగింది.

### మేడిగడ్డ 7వ బ్లాక్ తొలగించాలి

మేడిగడ్డ బరాజ్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌ను పక్కనే ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా తొలగించాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. సాధ్యం కాని పక్షంలో 7వ బ్లాకు స్థిరంగా ఉండేలా పటిష్టపరచాలని సూచించింది. రెండింటిలో ఏ నిర్ణయం తీసుకున్నా పక్కన ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా చూడాలని చెప్పింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# గ్రామాలలో అభివృద్ధి కి పంచాయతీరాజ్ చట్టం ఎంతో ఉపయోగపడుతుంది.. "రెవిన్యూ అధికారి మురళి"




జనసముద్రం న్యూస్,ఏప్రిల్24, నరసరావుపేట:- గ్రామాలలో నిర్మాణాత్మక పురోగతి, మరియు మౌలిక వసుతల ఏర్పాటుకు పంచాయతీ రాజ్ చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని, జిల్లా రెవిన్యూ అధికారి మురళి అన్నారు. గురురువారం స్థానిక కలెక్టర్‌కార్యలయములోని పి.జి.ఆర్.యస్ సమావేశ మందిరములో పంచాయతీ రాజ్ శాఖ ఆద్వర్యములో జాతీయ పంచాయతి రాజ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి మురళి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో కూడా పంచాయతీ లకు సంబంధించి పిర్యాదులు అందుతున్నాయన్నారు. 73,74 యాక్ట్ ప్రకారం పంచాయతి రాజ శాఖ చాలా పటిష్టంగా ఉందన్నారు. ఇండిపెండెంట్ గా చర్యలు తెసుకొనే శాఖ పంచాయతి రాజ్ శాక అని అన్నారు. గ్రామ పంచాయతిలకు నిధులు అందించడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ వర్దిల్లాలి అని కొనాయాడారు. జిల్లా పంచాయతి అధికారి భాస్కర రెడ్డి మాట్లాడుతూ 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రతి సంవత్సరం ఏప్రిల్-24 వ తేది పంచాయతీరాజ్ దినముగా జరుపుకోవడం జారుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ రాజ్ శాఖ ప్రాసస్త్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమములో డిప్యూటి కలెక్టర్ శ్రీరాములు,జిల్లా విద్యా శాఖాధికారి చంద్ర కళ, యస్.ఈ. పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి రవికుమార్ ని కలిసిన మాచర్ల ఎమ్మెల్యే మరియు టిడిపి నాయకులు




జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24, మాచర్ల: అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ని అమరావతి లోని ఆయన స్వగృహంలో మాచర్లనియోజకవర్గఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి (మాచర్ల), పంగులూరు అంజయ్య (కారంపూడి),కజ్జంసైదయ్య(మాచర్ల)మరియుపలువురుటీడీపీకార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి



జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 24 ,ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామ సచివాలయం లో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామ సభ జరిగింది ఈ సభలో సచివాలయం సెక్రటరీ చంద్ర, సర్పంచ్ లక్ష్మి నరసమ్మ, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి ప్రతిఒక్కరు దోహదపడాలని, అందరం కలిసి మన గ్రామాన్ని పరిశుభ్రత -అభివృద్ధికి ముందుకు రావాలని అన్నారు. మండలతెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు మాట్లాడుతూ గఫార్ రెహమాన్ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని కాబట్టి గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది అని, తెలిపారు, మాజీ సర్పంచ్ బి. నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కోసం అందరు ముందుకు సాగాలని చెప్పారు ఈ గ్రామసభకుసర్పంచ్ లక్ష్మి నరసమ్మ, సచివాలయం సెక్రటరీ చంద్ర, ఉపాధిహామీ ఫీల్డ్ ఆసిస్టెంట్ ఓబులపతి,మండల వి. ఆర్. ఒ. సుబ్బారెడ్డి, తె లుగుదేశం పార్టీ మైనర్టీ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ సర్పంచ్ బి. నాగరాజు, ఎస్. సి. సెల్ సభ్యులు యం. పెద్ద సుబ్బయ్య, వి. వెంకటసుబ్బయ్య, సచివాలయం సిబ్బంది శివరామకృష్ణ, డిజిటల్ ఆసిస్టెంట్ అనిత,సర్వేయర్ మహాలక్ష్మి,మరియు ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి చలి వేంద్రం ప్రారంభం



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24. శ్రీసాయి వెంకటేష్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం మం చి నీటి చలి వేంద్రంను హైకోర్టు అద్వకేట్ బత్తిన శారద రిబ్బన్ కట్ చేసిప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చటానికి ఉడతా భక్తి గా ప్రజలకు సేవ చేయా లనే సదుద్దేశంతో మండల కేంద్ర మైన దుర్గిలో ఈ కార్యక్ర మాన్ని శ్రీ సాయి వెంకటేష్ పాలి క్లినిక్ నిర్వాహకులు ప్ర ముఖ ఆర్, యం. పి. బండారు నాగరాజు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఈ సందర్భం గా ముఖ్యఅతిధిగా విచ్చేసిన హైకోర్టు అద్వకేట్ బత్తినశారదమాట్లాడారు. మండలస్థాయిలోని ప్రజలు, ప్రయా ణికులు మీ దాహార్తిని ఈ చలి వేంద్రం ద్వా రా తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈసదవ కా శాన్నిప్రతిఒక్కరూసద్వినియోగం చేసుకోవాలని పాలిక్లినిక్ వైద్య నిర్వాహకులు బండారు నాగరాజు కోరారు. అనంతరం ఈ శుభ సందర్భంగా మజ్జిగ ను పంపిణిచేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపిసీనియర్ నాయ కులు వెలిదండి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ కోటయోహా ను,షేక్ జానీభాషా,ఎల్లబోయి న సుబ్బారావు గ్రామ ప్రజలు, పాలీ క్లినిక్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన యాగంటి మల్లికార్జున



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24. పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం మాచర్ల పట్టణం నందు కొలువైయున్న శ్రీ చెన్నకేశవస్వామి వారి 16వ రోజు పండగ సందర్భంగాఅన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మరియు అన్నదాన కార్యక్రమానికి సహకరించినగుంటుపల్లిగాంధీమరియు కమిటీ సభ్యులు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 ( పామిడి) పామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవమును ప్రభుత్వ అధికారులు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన పంచాయతీ కార్యదర్శులను,ఆధార్‌డిజిటల్‌అసిస్టెంట్లను సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ,తేజష్ణ ఏఓ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంజైరేగ్స్ సిబ్బంది జి. కొట్టాల ఫీల్డ్ అసిస్టెంట్ బసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండించిన ముస్లింలు"

- భారతీయూల పై దాడి అమానుషం,
- ఇస్లాంలో హింసకు తావు లేదు
- ఇస్లాం అంటే నే శాంతి,
- ఉగ్రవాదుల పై చర్యకు డిమాండ్.



జనసముద్రం న్యూస్
చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 24

జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడిని చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాతే ఇస్లామీ హింద్ తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు.

దాడుల్లోమృతిచెందినవారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరుల కలసి మెలసి ఉంటున్నారని అన్నారూ.

దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేక ఉగ్ర వాద ముష్కరులు భారతీయుల పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరు పున ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింస కు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆనాడే తెలిపారని అన్నారు. ఏ మత గ్రంథం కూడా ఎదుట వారి ప్రాణాన్ని తీయమని చెప్పదు అని,ఎవరెన్ని కుట్రలు,దాడులు చేసినా భారత దేశంలో మత సామరస్యాన్నీ విడదీయ లేరు అని అన్నారు. ఈ సమావేశంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని,కమిటీ ముఖ్య కార్యవర్గ సభ్యులు ఎండీ ఇస్మాయిల్,సయ్యద్‌రజాక్,ఎస్.ఎస్.కెసుభాని, ఇమ్రాన్,పాషి,అబిద్,అజాద్,రహంతుల్లా,రసూల్, వహబ్,ముజీబ్,జానీ,సల్మాన్,మసీదుఇమామ్., మౌజన్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే పంచాయతీల విధి-జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్ బాషా




జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24, ఒంటిమిట్ట: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే పంచాయతీల విధి అని జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్‌బాషావెల్లడించారు ఒంటిమిట్టసచివాలయంలో గురువారంపంచాయతీఉపసర్పంచ్‌అధ్యక్షతనజాతీయపంచాయతీరాజ్‌దినోత్సవగ్రామసభనిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్ బాషా ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు ప్రజలకు మౌలిక సదుపాయాలైన తాగునీరు వీధిలైట్లు వీధులు శుభ్రం చేయడం వంటి విధులు పంచాయతీలు నిర్వహిస్తాయన్నారు పింఛన్లు వంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడమే గాక ఇంటి పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు ఒంటిమిట్ట కోదండ రాముని సన్నిధిలో ప్రజలు నివసించడం ఒక వరమన్నారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ 2010 ఏప్రిల్ 24 తేదీని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పంచాయతీరాజ్ దినోత్సవం గా ప్రకటించారు అన్నారు ఆనాటి నుండి పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుంది అన్నారు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు అయినా పారిశుద్ధ కార్మికులను ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సన్మానించి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ ఉప సర్పంచ్ పసువులేటి భారతి ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామీణఉపాధి హామీ పథకం కూలీలకు పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించాలి

- కదిరి ఎంపీడీఓ ఆఫీసు ఎదుట ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా
- ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలి
- మండల వ్యాప్తంగా ఉపాధి హామీపనులపై విచారణ చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప




కదిరి,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24:- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో గురువారం కదిరి ఎంపీడీఓ ఆఫీసు ఎదుట ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప మాట్లాడుతూ ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలని మండలంలో జరుగుతున్న ఉపాధి పనులు అవనీతి పై జిల్లా కలెక్టర్ విచారణ చేయాలని తదితర ప్రాంతాల్లో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీలు పనుల్లో జరుగుతున్న కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్ లు దొంగ మస్టర్లు వేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021 నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీపనులపై విచారణ చేయాలని ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడడం జరుగుతున్నాయ్యని ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం వెబ్ సెట్టులో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా మేము కొన్ని గ్రామాలలో మా సంఘం ద్వారా విచారించగా ఎక్కడ పనులు జరగలేదన్నారు. పాత పనుల వద్ద ఫోటోలు తీసి బోగస్ మస్టర్లు రాయడం జరుగుతున్నాయని మా దృష్టికి రావడం జరిగిందన్నారు. బోగస్ మస్టర్లు వేసినటువంటి వారి పైన చర్యలు తీసుకొని ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు జరగకుండా ఉపాధి కూలీల పొట్ట కొట్టకుండా చూడాలన్నారు. మండల వ్యాప్తంగా ఉపాధికూలీలు పనులు చేసే చోట మౌళిక వసతులైన మెడికల్ కిట్టు అందుబాటులో వుంచి ఎండ నుండి ఉ పశమనం పొందడానికి నీడ సౌకర్యంమరియుఒ. ఆర్. ఎస్‌ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులురమణ,జిల్లా కౌన్సిల్ నెంబర్స్ కొండయ్య, శ్రీనివాసులు, తిప్పన్న,రమణ,రవి నాయక్, అనిత,విమల,జ్యోతి,వాణి, నాగులు బాయ్,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఎస్. సి ఫలితాల్లో అనపర్తి శ్రీ చైతన్య విద్యా సంస్థ లు ప్రభంజనం






జనసముద్రంన్యూస్:ఏప్రిల్:24
అనపర్తి నియోజకవర్గం,

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం ఎస్. ఎస్. సి 2025ఫలితాల్లో అనపర్తి శ్రీ చైతన్య విద్యాలయ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ప్రతిభను కనబరచి అనపర్తి మండలంలో ఏ విద్యాసంస్థలకు రాని విధంగా అత్యధికముగా 593మార్కులు సాధించి అనపర్తి మండలం లో సత్తి వెంకటసాయిసుచరణ్ రెడ్డి ప్రధమస్థానం లో నిలిచారు. ఆర్, సోనియా నవ్యశ్రీ 590మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో నిలిచారు. ఎన్, భవిత సాత్విక దేవిప్రియ 585మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం గా చూసుకొంటే 531మార్కులు తో విద్యార్థుల ప్రతిభ ను తెలియచేసారు. ఆల్ సబ్జెక్టు 100కి 100సాధించిన విద్యార్థులు 13మంది 550మార్కులు సాధించిన విద్యార్థులు 14మంది,2025పదో తరగతి పరీక్ష కు హాజరైన విద్యార్థులు అందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అనపర్తి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు అని,స్కూల్ ప్రిన్సిపాల్ వి ఎన్, రత్నాజీ తెలియచేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన శ్రీ చైతన్య విద్యార్థుల అందరూ కి రీజనల్ ఇంచార్జి ఎమ్ వి ఎల్ నరేష్, ఎగ్జిక్యూటివ్ ఏ జి ఎమ్ ఎమ్ వి సురేష్, కో ఆర్డినేటర్‌కిరణ్‌పాండే,అభినందనలు తెలయచేసారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వి ఎన్ రత్నజీ, డీన్. వై వి రాజు, స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయనులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కిలారి జయరాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె



కొత్త చెరువు,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 24:- కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామానికి చెందిన కీలారి జయరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతి చెందిన జయరాములు భౌతికకాయానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న జయరాములు కుటుంబాన్ని వారు ఓదార్చారు. అన్ని విధాలుగాఅండగాఉంటామనిభరోసా ఇచ్చారు. జయరాములు లేని లోటు ఆ కుటుంబానికి,టీడీపీ కి తీర్చలేనిదన్నారు. జయరాములు మృతితో ఆ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

- సాయి చూపించిన సేవ మార్గంలో నడుద్దాం
- అందరినీ ప్రేమించు ...అందర్నీ సేవించు
- పుట్టపర్తి నారాయణా సేవలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 24: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవ మార్గంలో మనమంతా నడుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు నిచ్చారు.పుట్టపర్తి లోని హిల్ హ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయి బాబా 14 వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి, నాగనంద,మనోహర్ శెట్టి నీమీష్ పాండే తదితరులు హాజరయ్యారు.స్టేడియంలో ఏర్పాటు చేసిన మహా నారాయణ సేవలో భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్,హిమ వాహిని హిమ వాహిని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు.ఈనారాయణ సేవా కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.అక్కడికి తరలివచ్చిన భక్తులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ , ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు.

పుట్టపర్తి ఎస్ బి ఐ రోడ్డులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరిసత్రంలో సత్యసాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై అన్న వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయ కులుకోటాసత్యం,విద్యాసాగర్,నరేంద్ర,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై గ్రామస్థాయి సమన్వయ సమావేశం







ఓ డి చెరువు,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24: డీపీఎం లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు ఓడీసీ మండలం లోని నాయన కోట తండా లో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి సంఘం లీడర్స్ తో మరియు వీ వో లీడర్స్,రైతులు తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్ ఎఫ్ ఏ దామోదర్ రెడ్డి సమక్షంలో మండల ఇంచార్జి నరేంద్ర రెడ్డి యూనిట్ ఇంచార్జి సుధాకర్ ఎన్ ఎఫ్ ఐ సూర్యకళ, ప్రియాంక ఐ సి ఆర్ పి ఎస్ గోవిందు నాయక్,రవీంద్ర నాయక్,ఓబులేసు మరియు డి ఎమ్ ఎమ్ టీ గంగబాబు హాజరు కావడం జరిగింది. ముందుగా ప్రార్ధన గీతంతో సమావేశంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులు కు ప్రకృతి వ్యవసాయం తో 25 రకాల విత్తనలతో పిఎండిఎస్ గురించి రైతులు కు వివరించారు.

గంగబాబు మాట్లాడుతూ ఎటిఎం అగ్రిడ్ మోడల్స్ గురించి వివరించారు.ఐ సి ఆర్ పి ఎస్ ఇంటికి వచ్చి సర్వే చేసే విధానం గురించి వివరించి అందరు సహకరించగలరు అని వారు కోరారు.యూనిట్ ఇంచార్జి సుధాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు కే ఏ పి గురించి వివరించారు.ఎన్ ఎఫ్ ఐ సూర్యకళ ప్రియాంక వచ్చిన రైతులు కు ఇంటి వద్ద వేసుకున్న పెరటి తోటలు మరియు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం యొక్క ప్రయోజనాల వివరించి తెలియజేయడం జరిగింది.

మరియు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## చింతలపూడి శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికిన చింతలపూడి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 24 లండన్ నుంచి హైదరాబాదు ఎయిర్పోర్ట్ కు వచ్చి అక్కడి నుంచిచింతలపూడిపట్టణానికి చేరుకున్న శాసనసభ్యులకు సొంగ రోషన్‌కుమార్‌ఘనస్వాగతంపలికిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

# వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి







- వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం పెంచండి
- రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24: వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...

ఎంతోమంది పేదలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.

దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు.

లక్కిరెడ్డిపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది కి ఎటువంటి సమస్యలున్నా తమదృష్టికితెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

# జల్ జీవన్ మిషన్ పథకం అమలు కొరకు ప్రభుత్వ భూమిని పరిశీలించిన రెవిన్యూ అధికారులు.





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి కుళాయి నేటి సరఫరాను అందించాలి అన్న ఉద్దేశంతో ఏర్పాటు చేయబడినది . ఈ మిషన్ ద్వారా గ్రామ పంచాయతీలకు సురక్షితమైన మరియు తగినంత త్రాగునీరు అందించాలన్న ఉద్దేశంతో గురువారం (24.04.2025), నాడు ఉదయం 11.00 గంటలకు గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి , మరియు మాచర్ల ఎమ్మార్వో వారితో కలిసి ఇతర శాఖ అధికారులు అయినా సబ్ డివిజన్ ఫారెస్ట్ అధికారి, నీటిపారుదల శాఖ అధికారులు,ఇతర అధికారులు మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు , బీట్ ఆఫీసర్స్ , సెక్షన్ ఆఫీసర్ , ఫారెస్ట్ సర్వే వారితో కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మాచర్ల మండలం లో గల వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా చేయు విషయమై మాచర్ల మండలంలో గల స్థానిక విజయపురి సౌత్ లోనీ గ్రామంలోని యు.20.00 భూమిని భూమిని కేటాయించుట కు అందుబాటులో గల ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగింది. ఈ మిషన్ ప్రతి గ్రామంలోని ఇంటికి నీటి సరఫరా కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# స్వయంపాలన ద్వారా గ్రామ స్వరాజ్యం భాజపా జిల్లా నాయకులు: జయరాములు



ఎన్ పి కుంట,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 24: నంబుల పూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయతీ సర్పంచ్ విష్ణుమూర్తి,ఉప సర్పంచ్ యోగీశ్వర,గ్రామ సెక్రటరీ హరీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జాతీయ పంచాయతీ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని గ్రామ స్వరాజ్యంతోనే దేశ సౌభాగ్యం అని పంచాయితీ రాజ్ ఉద్యమ స్ఫూర్తిని గ్రామ గ్రామాన నిలపాలన్నారు.

బలమైనమరియుఆధునికపంచాయతీలుస్వావలంబన భారతదేశానికి పునాదన్నారు.పేదలు మరియు రైతుల సంక్షేమానికి అంకితమైన విధానాలతో పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరి సహకారం అవసరమన్నారు.గ్రామస్థాయికి అధికారాన్ని వికేంద్రీకరించే లక్ష్యంతో,పంచాయతీ సాధికారత,సమ్మిళిత ఆర్థికాభివృద్ధి మరియు సుస్థిర పాలన లక్ష్యాలను సాధించడంలో సహాయపడే శాసన సవరణ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏట నిర్వహిస్తారు.పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడంకోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతోఈదినోత్సవంనిర్వహించబడుతుంది.మనం ఎప్పటి నుంచో వింటున్న మాట పల్లెలు పచ్చగా ఉంటేనేదేశం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. పల్లెకు ప్రథమ పౌరుడు సర్పంచ్ మన దేశపు సర్పంచి వ్యవస్థ చాలా గొప్పదన్నారు.పల్లెలకు సర్పంచిలే మూల స్తంబాలు వాళ్లే పల్లెలకు అభివృద్ధికి దారులు వేసేదని ప్రజల స్థితిగతులను తెలుసుకొనిప్రభుత్వాలదృష్టికితీసుకొనిపోయేదన్నారు. ప్రజల సమస్యలను పరిస్కరించేది

మౌలిక ఇప్పటికే దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో దేశ అభివృద్ధి జరుగుతోన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కదిరి నియోజక వర్గ శాసన సభ్యులు కంది కుంటవెంకట ప్రసాద్ ఆశీస్సులతో మరిన్ని వసతులు,సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలోఎద్దులరామచంద్ర,రెడ్డెప్ప ,రమణ,తదితరులలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో "కండైలోమా ఎక్యూమినేటా" (కణతి) అరుదైన శస్త్రచికిత్స విజయవంతం చేసిన వైద్యులు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 ( పామిడి) పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.యాడికి గ్రామానికి చెందిన సుధాకర్ భార్య గంగావతి గత నాలుగు సంవత్సరాలుగా "కండైలోమా ఎక్యూమినేటా" (కణతి) అనే అరుదైన సమస్యతో బాధపడుతూ పామిడి ఆసుపత్రిని సంప్రదించగా స్థానిక ఆస్పత్రి జనరల్ సర్జన్ వైద్యాధికారి కమలాధర్ పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించి సమస్యను విజయవంతంగా తొలగించారు.

ఈచికిత్సద్వారారోగికితక్షణ ఉపశమనం లభించింది. ఈ సేవలన్నింటినీ వైద్యాధికారి డా.జి.శివకార్తీక్ రెడ్డి నాయకత్వంలో సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే ఆపరేషన్ థియేటర్ సభ్యులు,హెడ్ నర్స్ శివకుమారి, థియేటర్ అసిస్టెంట్ అంజినప్ సహకారం ప్రశంసనీయమైనది.

ఈ విజయవంతమైన శస్త్రచికిత్సకు మార్గదర్శి డా. పాల్ రవికుమార్ గా డిసి హెచ్ఎస్ అనంతపురం ఆయనయొక్కగైడెన్స్‌తోఈ చికిత్సను సమర్థవంతంగా పూర్తి చేయగలిగారు.గంగావతి కుటుంబం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రధాన సభ్యులు చిలకల రాజగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ఇలాంటి శత్రచికిత్సలు ఎంతోధైర్యంగానిర్ణయాలు తీసుకుని దిగ్విజయముగా నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడుతున్న వైద్యాధికారులు కమలాకర్ శివ కార్తీక్ రెడ్డి, అలాగే వైద్యబృందంసిబ్బందిలకుపఅభినందనలుతెలిజేశారు.

# పంచాయతీ విధులకు ఆటంకం కల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలి



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 (పామిడి) పామిడి పట్టణం లో ఉన్న గ్రామపంచాయతీ పరిధిలో గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహిస్తుండగా ఆ సభకు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొని పంచాయతీ కార్యాలయం పని తీరు గూర్చి, పారిశుద్ధ్య గూర్చి ఉపన్యసించుచుండగా పామిడి కి చెందిన కొలివెండ్ల కుమార్ స్వామి, అంజి నాయక్ అను వారు వేదిక పైకి దూసుకొని వచ్చి రస బస చేయడం జరిగింది. అలాగే పంచాయతీ కార్యదర్శి ఎం గోపాల్ పైన పారాశుద్ధ్య మేస్త్రి సుధాకర్ పైన దాడి చేశారు. గ్రామ సభకు వచ్చేసిన పెద్దలు ప్రజలు అందరూ ఎదుట నానా దుర్భాషలాడారు.కార్మికుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఈవో గోపాల్ సిఐ యుగేందర్ కి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో గోపాల్ మాట్లాడుతూ,శ్యానిటరి మేస్త్రీ పారిశుధ్య పనుల పర్యవేక్షణ, పారిశుధ్య సిబ్బంది అందరూ వారి విధులైన పారిశుధ్య పనులు ప్రతి రోజు చేయుచున్నారు. ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు గురువారము రోజున పంచాయితీ రాజ్ దినోత్సవమును పురస్కరించుకొని ఉదయము 10-00 గంటలకు ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సభకు గ్రామ పెద్దలు బొల్లు శ్రీనివాస రెడ్డి,అనుంపల్లి శివ, రమణరావు,పి.లక్ష్మీదేవి,వడ్డే రాముడు.

మహమ్మద్‌రఫీతదితరులువేదికనలంకరించడమైనది. గ్రామసభను జరుపుచుండగా గ్రామసభ ఇక కొద్ది క్షణాలలో అంత్యమగు సమయములో కొడివెండ్ల కుమార్ అనునతను మా విధులకు ఆటంకం కల్పిస్తూ పారిశుధ్య పనివారలతో పారిశుధ్య పని విషయములో అసభ్య పదజాలముతో వాదిస్తూ దాడిచేస్తున్నందున పంచాయితీ కార్యదర్శి గ్రేడ్-1 (ఈఓ)అయిననేనుమా సిబ్బందిపై దాడిచేస్తున్నందున వెంటనే వేదికపై నుండి వచ్చి మీ సమస్య వుంటే నాతో మాట్లాడండి పారిశుధ్య సిబ్బందిపై దాడి ఎందుకు చేస్తున్నారు అని అడుగగా, నీషమైన ఈ వూరికి రాజువా అని అసభ్యపదజాలముతో దూషిస్తూ కొడివెండ్ల కుమార్ మరియు అంజినాయక్ చౌహాన్ అను ఇరువురూ వేదికనలంకరించిన గ్రామ పెద్దల సమక్షములో నాపైకి కూడా దాడికి పాల్పడినారు. వెంటనే మా పారశుధ్య సిబ్బంది అడ్డువచ్చి వారిని పక్కకు తోసుకు వెల్లడమైనది. అయిననూ అంజనాయక్ చౌహాన్ మరలా తీవ్ర ఆవేశముతో తీవ్ర అసభ్యపద జాలముతో దూషిస్తూ ఇటుకపల్ల తీసుకొని అత్యంచ వేగముతో నాపై దాడి చేయ ప్రయత్నించడమైనది. అంతలో గ్రామసభ యందు కలవారు మా కార్యాలయ పారిశుధ్య సిబ్బంది అందరూ అడ్డు వచ్చి వారిని బయటకు తీసుకొని వెల్లడమైనది.

ఆ విధంగా బయటకు తీసుకొని వెళ్ళ సమయములో కూడానీఅంతుచూస్తామనిఅరుస్తూఅసభ్యపదజాలము తో దూశించడమైనది.

# ఆర్థిక సహాయం అందజేత



జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24

చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామానికి చెందిన గడ్డం మానెమ్మ కుమారుడు చింటూ మరణించిన విషయం తెలుసుకొని స్థానిక మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గారు ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజన్న గారి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ నాయకులు ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ బందెల సుధాకర్ విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం సురేష్ ఆవుల రవీందర్ రెడ్డి చౌటాకూరి శ్యామ్ పున్న సత్తయ్య బొమ్మరైన సత్తయ్య గడ్డం అనిల్ మహేష్ నందు విట్టల్ పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 25,ఏప్రిల్,2025

## శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## స్వయంగా బిందెకి నీళ్లు పట్టి మహిళలకు అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24: రామాపురం మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, శుద్ధమల గ్రామం, ఓబుల్ రెడ్డిగారిపల్లెలో 20 లక్షల రూపాయలతో త్రాగునీటి బోరు, పైప్ లైన్ నిర్మాణ పనులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో రామాపురం మండలంలో ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత

ఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి మంత్రివర్యులు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.





నేడు ఓబుల్ రెడ్డిగారిపల్లె గ్రామానికి బోర్ తో పాటు 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ తో నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్య పరిష్కరించాలని మంత్రివర్యులు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 230 బోర్డులు వేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మరిన్ని బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నీటి సౌలభ్యం లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

**బిందెలకతో మహిళలకు నీళ్లు పట్టించిన మంత్రి**

ఓబుల్ రెడ్డి గారిపల్లెలో స్కీమ్ బోర్డు ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీపంలోని కుళాయి వద్ద కొల్లాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులకు ఓబుల్ రెడ్డి గారి పల్లె ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.

## గుండ్లపాడు లో జరిగిన నవోదయం 2 కార్యక్రమంలో భాగంగా గ్రామసభ

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24, వెల్దుర్తి మండలం: "నవోదయం 2" కార్యక్రమం లో భాగంగా గురువారం మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండల పరిధిలోని ఏ కేటగిరి గ్రామం అయిన "గుండ్లపాడు" గ్రామం లొ "గ్రామసభ" నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమీషనర్ ఎన్ఫోర్స్మెంట్, ఎమ్.రవి కుమార్ రెడ్డి,

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. సూర్య నారాయణ, ఎన్ఫోర్స్మెంట్, గుంటూరు, పంచాయతీ సెక్రటరీ, హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులు మాట్లాడుతూ సారాయి తాగడం ఆరోగ్యానికి హానికరం అని, ప్రజలు సారాయి కి దూరంగా ఉండాలని, సారాయి సంబంధం వున్న నేరాలలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, యువత తమ భవిష్యత్ ను చక్కగా ఉంచుకోవాలని, చెడు మార్గం లొ వెళ్లకుండా విద్య, ఉద్యోగాలు



కోసం కృషి చేయాలని తెలిపారు. అలాగే సారాయి సంబంధిత నేరములకు దూరంగా వున్న వారికి, నిభందనల మేరకు పునరావాసం కల్పించడం మరియు ఎమ్.జి.ఆర్.పి కార్యక్రమం కింద 100 రోజులు పని కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే గ్రామస్తులు అందరితో కలసి "నవోదయం ప్రతిజ్ఞ"చేయడం జరిగింది. అనంతరం అవగాహనా కార్యక్రమం లో "నాటు సారాయి" వలన కలిగే ఆరోగ్య దుష్ఫలితాలను గురించి మరియు నాటు సారాయి నేరముల కు సంబందించి చట్టపరంగా తీసుకొనే చర్యలు గురించి ప్రజలు కు వివరించారు.

స్థానికులతో కలిసి మాట్లాడుతూ సారాయి తయారు చేయడం, సారాయి రవాణా చేయడం, సారాయి కలిగి ఉండడం మరియు విక్రయించడం చట్ట రీత్యా నేరములు అని, కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే నాటు సారాయి గురించి ఎలాంటి సమాచారం వున్న తమకు తెలియ చేయవలసిందిగా, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 14405 కి కాల్ చేయవొచ్చని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యన్. వెంకట రమణ, ప్రోహిబిషన్ మరియు ఆడాప్షన్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయాల కతీతంగా మండలాభివృద్ధికి కృషి చేయాలి







**- ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలి**

**- ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు**

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24:- అధికారులు ప్రజా ప్రతినిధులు రాజకీయాల కతీతంగా సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం సర్వసభ్య సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ఎంతో వెనుకబడి ఉన్న లగ్గిరెడ్డిపల్లె మండలం నేడు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు.

మండలంలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో ఎంతోమంది పేదలకు ఉపాధి లభిస్తోందని ఇలాంటి పథకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాగా పనిచేసి పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

ఉపాధి పథకంలో పనిచేసే వారు అవకతవకలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మండలంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు 4 వేల కోట్ల రూపాయలతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలన్నారు.

మండలంలో పనిచేస్తున్న అధికారులకు ఎటువంటి సమస్యలుఉన్నతమదృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.

## 27న రజతోత్సవ మహాసభను జయప్రదం చేద్దాం: మాజీ ఎంపిటిసి మట్టెల రవీందర్

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24):
(కరీంనగర్ ప్రతినిధిమట్టెల సంపత్

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం నుండి దుద్దనపల్లి గ్రామం నుండి కూడా వేలాదిగా పార్టీ శ్రేణులు తరలి రావాలని దుద్దెనపల్లి బి ఆర్ఎస్ గ్రామ మాజీ ఎంపిటిసి మట్టెల రవీందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సమావేశాన్ని విజయవంతం చేయాలని రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామిని ప్రజలు గ్రహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. నేడు ఎందుకు కాంగ్రెస్ కు ఓటువేశామా అని ప్రజలు బాధపడుతున్నారు. గ్రామాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిరిగే పరిస్థితి లేదు. ప్రజలు ఆరోగ్యారంటీలు ఎవరిని అడిగితే సమాధానం చెప్పలేక సారిపోతున్నారు. సంవత్సర కాలంలోనే ప్రజల్లో వ్యతికత మూటకట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం, ఓడిపోతామనే భయంతో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించడంలేదు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉంది బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్



నాయకత్వంలో ఏనాడు ఇ లాంటి పరిస్థితి లేదు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేసిన ఘనత కేసీఆర్ గారిది. కనుమరుగవుతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. నాడు రైతన్నకు కేసీఆర్ రైతుబంధు రైతు బీమా ఇచ్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది అని రైతు బీమా రైతుబంధు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జాడే లేదు అని సైదాపూర్ మండలంలో చాలామంది రైతులు రుణమాఫీ కానీ వారు ఉన్నారు అని తెలిపారు కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసిండ్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి పొలాలకు గోదారి నీళ్ళిచ్చి, మిషన్ చెరువులు నింపి,మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా నీళ్లిచ్చిన ఆపరభగీరథుడు కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా కేసీఆర్, కేటీఆర్ సహకారంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంతకాలం ఓపిగ్గా ఉండాలి. మళ్లీ అధికారంలో వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు ఈ నెల ఏప్రిల్ 27 తేదీన హనుమకొండజిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు ప్రతి గ్రామంలో పండుగల జరగాలి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి నియోజక వర్గం నుండి వేలాదిగ తరలి రావాలి మళ్లీ జీవితంలో కాంగ్రెస్ అధికారంలోకి రాదు అని ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది అని తెలిపారు బి ఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ఒక పెద్ద కొడుకు లాగా వృద్ధులకు పింఛన్ వితంతువులకు పింఛన్ వికలాంగులకు పింఛన్ ఇచ్చి తన ఇంటి కన్న కొడుకు లాగా చూసుకునేది కొడుకులు సరిగ్గా సూచుకోకపోయినా కెసిఆర్ ఇచ్చే పింఛన్ పైసలతో సంతోషంగా ఉండేవారు అని ఇప్పుడు పింఛన్ పైసలు ఎప్పుడు వేస్తాడు అని ప్రజలు ఎదురుచూస్తున్నారు అని తెలిపారు మళ్లీ కెసిఆర్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కెసిఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారు అని తెలిపారు

## దుర్గిలో శ్రీ సాయి వెంకటేష్ పాలిక్లినిక్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ప్రారంభం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 24, దుర్గి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లో శ్రీసాయి వెంకటేష్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం మం చి నీటి చలి వేంద్రంను హైకోర్టు అడ్వకేట్ బత్తిన శారద రిబ్బన్ కట్ చేసిప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చటానికి ఉడతా భక్తి గా ప్రజలకు సేవ చేయా లనే సదుద్దేశంతో మండల కేంద్రమైన దుర్గిలో ఈ కార్యక్ర మాన్ని శ్రీ సాయి వెంకటేష్ పాలిక్లినిక్ నిర్వాహకులు ప్ర ముఖ ఆర్ఎంపి డాక్టర్ బండారు నాగరాజు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన హైకోర్టు అడ్వకేట్ బత్తిన శారద మాట్లాడారు. మండలస్థాయిలోని ప్రజలు, ప్రయా ణికులు మీ దాహర్తిని ఈ చలి వేంద్రం ద్వారా తీర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈసదవకా శాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం



చేసుకోవాలని పాలిక్లినిక్ వైద్య నిర్వాహకులు బండారు నాగరాజు కోరారు. అనంతరం ఈ శుభ సందర్భంగా మజ్జిగ ను పంపిణిచేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి సీనియర్ నాయ కులు వెలిదండి శ్రీనివాసరావు, సీనియర్‌జర్నలిస్ట్‌కోటయోహాను,షేక్‌జానీభాషా,ఎల్లబోయి న సుబ్బారావు గ్రామ ప్రజలు మరియు పాలీ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యం ముందు పేదరికం ఓడిపోయింది



రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24

రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామం కొత్తపల్లికి చెందిన ఏనుగుల లాస్య పదవ తరగతి పరీక్షల్లో 600 కు 592 మార్కులు సాధించి హాల్ టికెట్ నెంబర్ (2524104649) అందరి మన్నలు పొందుతోంది లాస్య మాట్లాడుతూ 597 మార్కులు వస్తాయి అని మా అమ్మకు చెప్పా కానీ రాలేదు అమ్మ కు మీ తరఫున క్షమించమని కోరుకుంటున్న నేను 6వ తరగతి చదువుతున్నప్పుడు కరోనా కారణంగా మా నాన్నగారు చనిపోయారు మా మా కుటుంబం మా నాన్న లేని కారణంగా ఆర్థికంగా చాలా ఇబ్బంది పడ్డాము మా అమ్మ మా నాన్న నడుపుతున్న చిన్న వీడియో షాప్ ను ఫోటోలు, వీడియో ప్రోగ్రాం లో చేస్తూ రాత్రి పగలు కష్టపడుతూ మా అమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మా చెల్లి కోసం నా కోసం కష్టపడుతుంది

నేను 9వ తరగతి నుంచి బాలవికాస్ స్కూల్ నందు చదువుకున్నాను అనివార్య కారణాల వలన డిసెంబర్ నుంచి నేను స్కూల్ కి వెళ్లలేదు బూస పోగుల సాయి గణేష్ అనే సార్ దగ్గర ఈ నాలుగు నెలలు ట్యూషన్ లో చదువుకున్నాను ఆ సార్ ప్రోత్సాహం వలన అన్ని సబ్జెక్టులలో మాకు మంచి శిక్షణ ఇచ్చాడు ఇన్ని మార్కులు సాధించడానికి సాయి గణేష్ సార్ కారణం నేను ఎప్పుడు ఆ సార్ కి రుణపడి ఉంటాను ఎంపీసీ తీసుకొని జేఈ మెయిన్స్ సీట్ సంపాదించాలని నా కోరిక బాగా చదువుకొని మా అమ్మను బాగా చూసుకోవాలని ఆశపడుతున్నానని తెలిపింది పేదరికంలో ఉన్న ఇన్ని మార్కులు సంపాదించినటువంటి లాస్యకు బంధువులు,స్కూలు యాజమాన్యం తోటి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ అభినందిస్తున్నారు

## తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

## ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24:- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.



ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం అయినా ఆరోగ్య శిబిరం




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా లొ విషన్ మరియు సానీక్ష ఫౌండేషన్ సౌజన్యంతో ఉచితంగా హెల్త్ చెకప్ చేసి అవసరం వున్నా వారికి మందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ ఆరోగ్య శిబిరం లొ 170 మంది వరకు పాల్గొన్నారు.యం ర్ ఐ, సీట్ స్కాన్, కంటి ఆపరేషన్ అవసరం వున్నా వారికి సోమవారం రోజున మల్లారెడ్డి హాస్పిటల్ వారు ఉచితంగా పంపించే బస్ లొ వెళ్లి హైదరాబాద్ లోని మల్లారెడ్డి ఆసుపత్రి లొ ఉచితంగా టెస్ట్ లు, అవసరం వున్నా వారికి ఆపరేషన్ ఉచితంగా చేస్తున్నారు. అని ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రవి కుమార్ తెలియజేశారు. ఖాజాపూర్ తండా లొ ఉచితంగా క్యాంపు వేసి అందరికి మందులు పంపిణి చేసిన మల్లారెడ్డి హాస్పిటల్ బృందం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలానే ప్రతి గ్రామం లొ ఉచితంగా వైద్యం అందేలా కృషి చేసి గ్రామీణులకు అండగా నిలబడెలా కృషి చేయాలనీ డా డి శివ మల్లారెడ్డి హాస్పిటల్ బ్రాందానికి కోరుకున్నారు.

ఈ కార్యక్రమం లొ ఖాజాపూర్ తండా సెక్రటరీ వెంకటేష్ కోర్డినేటర్ రవి కుమార్, సాయి, డాక్టర్ భాగ్య సాయి, డాక్టర్ మౌశిక్ రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా డి శివ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ఏప్రిల్.24)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుశాపూర్ గ్రామంలోని ఆంబియన్స విల్లాలో పని చేస్తున్నటువంటి వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు.వివరాలలోకి వెళితే ఫిర్యాది అయిన సభావత్ లక్య తన వరుసకు అన్న ముదావత్ లౌక్య తండ్రి పేరు చంద్ర వయసు:51 సంవత్సరాలు కులం:లంబాడి,వృత్తిబీకూలి పని స్కూల్ తండా హవేలీ ఘన్పూర్ మండలం మెదక్ జిల్లాకు చెందినటువంటి లౌక్య వారం రోజుల క్రితం అవుశాపూర్ లోని అంబియన్స్ విల్లాలో కూలిగా పనిచేస్తూ తేదీ 22-4-2025 నాడు తెల్లవారుజామున 3 గంటలకు లేచి చూసేసరికి లౌక్య కనపడకపోవడంతో చుట్టుపక్కల తెలిసిన వారిని అందరిని విచారించిన కూడా ఎటువంటి సమాచారం రాకపోవడంతో ఫిర్యాదు చేయడమైనది.ఇంట్లో నుండి వెళ్లే సమయంలో బ్లూ కలర్ లుంగీ ఎల్లో కలర్ టవల్ వైట్ కలర్ బనియన్ ధరించి ఉన్నాడు.ఎత్తు 5.3 ఇంచెస్ కాలాడు.

## లాలిత్యం హాస్పిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24: డిండి :-
లాలిత్యం ప్రైవేట్ హాస్పిటల్ వనస్థలిపురం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి పరిసర ప్రాంతంలో గల లిటిల్ మాస్టర్ స్కూల్ నందు బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలను అందించారు.పాఠశాలలోని దాదాపు 380 మంది బాల,బాలికలకు వైద్య పరీక్షలు చేసి,అవసరమైన మందులను అందజేశారు.
ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతినిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పులిగిల్ల శ్రీపతిరావు, నాయకులు ఎటి కృష్ణ,బొల్లె శైలేష్,హాస్పిటల్స్‌జిఎంలుకొండోజు శ్రీనివాసాచారి,సంతోష్, పిల్లల వైద్యనిపుణులు అన్వేష్,సంతోష్ చారి,మార్కెటింగ్ మేనేజర్ నవీన్ చారి,క్యాంపు కోఆర్డినేటర్ డి.మహేష్ గౌడ్,నర్సులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం వారు లాలిత్యం హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, సేవలను కొనియాడారు.

## డిండిలోని ధనకుంటపై ఆర్డీవో విచారణ



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 : డిండి :-
ప్రభుత్వభూములను,స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆర్డీవో రమణరెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలో 14వ సర్వే నెంబర్లోని 25.19 ఎకరాల ధనకుంట శిఖం ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని ఫిర్యాదు రావడంతో బుధవారం దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ధనకుంటను రెవిన్యూ,ఇరిగేషన్ సిబ్బందితో కలిసి పరిశీలించి,విచారణ చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులకు ప్రామాణికం గ్రామ నక్షనేనని అన్నారు.గ్రామ నక్షాలో ధన కుంటగానే ఉండడం వల్ల ముమ్మాటికీ ప్రభుత్వ భూమియేనని పేర్కొన్నారు.
ధనకుంట నీటిఅవసరాల నిమిత్తం నిర్మాణం చేపట్టి శిఖంగా రికార్డులోపేర్కొన్నారని,
అది ముమ్మాటికీ ప్రభుత్వానికి చెందిన భూమేనని అన్నారు.కొందరు అతి ఉత్సహంతో రికార్డులలో దిద్దుబాటు చర్యలు చేపట్టారని అన్నారు.త్వరిత గతిన తప్పులను సరిచేయాలనీ ఎమ్మార్వో ను ఆదేశించారు.దనకుంటలో అక్రమదారులు ఎలాంటి పనులు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిశీలనలో ఆయన వెంట ఏమార్వో ఆంజనేయులు,ఆర్ఐ ముస్తఫా,వర్క్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ ఇతర రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.24)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ( పిఎసిఎస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డైరెక్టర్ బద్దం అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్,యువజన అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి,యాదాద్రి భువనగిరిజిల్లాఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు రజిత రాజశేఖర్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో రైతులు బద్దం మెగా రెడ్డి,వనం సత్యనారాయణ గౌడ్,నోముల బాల్రెడ్డి,నోముల రాంరెడ్డి, బద్దం కిష్టారెడ్డి,గడ్డం నరేందర్ రెడ్డి,దవాడి శ్రీనివాస్,గడ్డం నరేందర్ రెడ్డి,బింగి సాయిలు,తుపాకి శ్రీనివాస్,బీట్కోరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న నిజాంనగర్ వాసి



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 : డిండి :-
నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల పరిధిలోని నిజాంనగర్ గ్రామానికి చెందిన ఏర్పుల రామకృష్ణ తన మేనకోడలను దేవరకొండ బస్టాండ్ లో బస్సు ఎక్కిస్తున్న సందర్భంలో దేవరకొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న బస్సులో ఒక ప్రయాణికుడి పర్సు రామకృష్ణ కు దొరికింది.ఆ పర్సును గురువారం దేవరకొండ బస్టాండ్ కౌంటర్లో ఆర్టీసీ సిబ్బందికి అందజేశాడు.నిజాయితీ చాటుకున్న రామకృష్ణ ను ఆర్టీసీ సిబ్బంది మరియు నిజాం నగర్ గ్రామస్తులు అతనికి అభినందనలు తెలియజేశారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.24)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు బందారి అగమయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ అంబటి చంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్,రక్తనిమల్లేష్,మేకలకుమార్,పొట్టోల సత్యనారాయణ, బుయ్య నారాయణ,మేకల శివ,అంబటి భాస్కర్,బాలయ్య, శ్రీశైలం, బాల్ రెడ్డి,పొట్ట కృష్ణ,మహేష్,నగేష్,మల్లేష్,అజయ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.24)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రాఘవపురం,రుద్రవెల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో బందారి ఆగమయ్య గౌడ్,రక్తని కృష్ణ,గుంటిమిది అశోక్,అంబటి చంద్రయ్య,సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్,జానీ,తొర్రునూరి రవి,అంబటి నగేష్,రక్తని మల్లేష్,పాములపర్తి కృష్ణ,మేకల కుమార్,మేకల బాబు,కోర్ని రమేష్,కొమ్ము మధు,గుంటిమిది బుచ్చయ్య,తెలజూరి బిక్షపతి,మేకల శివ,రక్తని జంగయ్య,కొక్కల కొండా బాలయ్య,పబతి వెంకయ్య, చింతల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి






**- రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**- విభిన్న ప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24:-
విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు.
ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలుఅందేలాచర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చే ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదనివీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వంఅనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత, నైపుణ్యం ఉంటుందని, విభిన్న ప్రతిభావంతులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారని అన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... ఇది విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వ పథకాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు.

## టిఎల్ఎం ను పరిగణలో తీసుకోలేదని బాధితుడు ఆవేదన

**- నెలపాటు సమాచార సేకరణ కోసం ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరిగాను**
**- న్యాయం చేయాలంటూ ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం**



జనసముద్రం న్యూస్,ఏప్రిల్,25
(కల్వకుర్తి కాన్స్టెన్సీ)
కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో గిరిజనఆశ్రమపాఠశాలలోఅక్రమంగాఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ జరిగిందని దానిపై చర్య తీసుకోవాలని బాధితుడు గన్నోజు సురేష్ జిల్లా జెయింట్ కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు,2024 -2025 సంవత్సరానికి గాను కాంట్రాక్టు పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు సోషల్ సబ్జెక్టులు బోధించేందుకు సిబ్బంది కోసం 2024 సెప్టెంబర్ లో నోటిఫికేషన్ విడుదల అయిందని తెలిపారు,కానీ ఆ పోస్టుల నియామకం నిబంధనల ప్రకారం జరగలేదని తెలిపారు,
టిఎల్ఎం ఉన్నవారికి ఒక మార్కు, లేనివారికి అధిక మార్కులు వేసి,వారికి అనుకూలంగా ఉన్న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారని పేర్కొన్నారు, ఈ విషయంలో తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు దీనికి జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రిక్రూట్మెంట్ జరిగే విధానంపై వివరాలు సేకరిస్తామని హామీ ఇచ్చారు

## ఇటీవలమరణించిన కుటుంబాన్ని పరామర్శించిన
## ప్రమాదవశత్తు గాయపడిన వారిని పరమశించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలంలోని మునీరాబాద్ గ్రామానికి చెందిన మండల నాయకులు తొంట సత్యనారాయణ కు ఇటీవల ప్రమాదవాశాత్తు గాయపడిన సందర్భంగా వారిని పరామర్శించిన మాజీ ఆలేరు ఎమ్మెల్యేబూడిద బిక్షమయ్యగౌడ్ అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మండల సినియర్ నాయకులు ఉప్పల బాబు మరియు ఉప్పల కృష్ణ తల్లి మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే విధంగా సోలిపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చీర్ల యాదమ్మ కుటుంబాన్నిపరామర్శించి,ఆర్థికసహాయంచేశారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచులు హారిక లక్ష్మా రెడ్డి, నవీన్ గౌడ్, బూడిద శంకర్,ఉపసర్పంచులు చందర్ నాయక్, దండు యాదగిరి ,మండల నాయకులు పోషంరెడ్డి,శ్రీకాంత్ గౌడ్, సింహ రెడ్డి, మైలారం రామకృష్ణ,బాలనర్సయ్య గౌడ్, నిరుగొండ రమేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,వంశీ,గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య,రాజు నాయక్, రమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, బాలేష్ గౌడ్, అశోక్ నాయక్, జోగు నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలు ఆక్సిజన్ లాంటివి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
మహబూబాబాద్ జిల్లా పేద దళిత శ్రామిక వర్గాల బిడ్డలను ప్రభుత్వ విద్యా సంస్థలు ఆక్సిజన్ వలె కాపాడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ జీపీఏ తో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిస్తున్నారని, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో అత్యంత ప్రతిభను కనబరిచి,ర్యాంకులను సాధించిన 40 మంది విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందంకళాశాలలోఏర్పాటుచేసినకార్యక్రమం లో విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని వసతులతో పాటుగా, నిష్ణాతులైన అధ్యాపక బృందం పనిచేస్తున్నారని,ఇంటర్ విద్య పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని, అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్షిప్ సౌకర్యంతో పాటు, పాఠ్యపుస్తకాలను అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఎస్ఎస్సి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకుని, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని ఆయన కోరారు..
ఈ కార్యక్రమంలో ఎం. కుమార్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జి జె. స్వాతి, బి. శ్రీను, ఎండి.రియాజ్, చొప్పరి శ్రీనివాస్, నవీన్ కుమార్, సురేందర్, బి. రవి, పూర్ణిమ, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूस Janasamudram News ಜನ ಸಮುದ್ರಂ ನ್ಯೂಸ್
విలేఖరులు కావలెను
www.janasamudram.com
www.epaper.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136

## ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ టాపర్ గా నిలిచిన హోమ్ గార్డ్ తిరుపతి కూతురు అనుశ్రీ ని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24

మహాబూబాబాద్ జిల్లా నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో హెూంగార్డ్ విధులు నిర్వహిస్తున్న మదాసు తిరుపతి హెచ్ జి నెంబర్ : 1095 కూతురు అనుశ్రీ హన్మకొండ విష్ణమ్ జూనియర్ కాలేజ్ నుండి ఎంపీసీ మొదటి సంవత్సరం లో 468 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అనుశ్రీ ను ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్.ఐలు భాస్కర్, సోములు, మరియు హెూంగార్డ్ యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడం హేయమైన చర్య మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడం హేయమైన చర్య అని చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని అన్నారు. జమ్మూ కాశ్మీర్లోని పహాల్గామాలో, ఉగ్రదాడులలో కేవలం హిందువులను మాత్రం టార్గెట్ చేసి, చంపడం యావత్ భారతదేశంలో ఉన్న హిందువులను, తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సెక్యులరిజం అని అనకుండా ఇప్పటికైనా యావత్ భారత దేశంలో ఉన్న హిందువులమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఉగ్రవాదం ప్రోత్సహించే వారని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యషీల్ గౌడ్ జన్మదిన వేడుకలు





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

జడల యషీల్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణం లో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలలో పాల్గొన్న భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆలేరు మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాజీ గ్రంధాలయ ఛైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ మరియు మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు ప్రధాన కార్యదర్శి నీలా ఓం ప్రకాష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు av కిరణ్ జనరల్ సెక్రటరీ రచ్చ శ్రీనివాస్ టిఆర్ఎస్వి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తుంగ బాలు ఇట్టబోయిన గోపాల్ మరియు కార్యకర్తలుపాల్గొనిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

వెల్దండ,ఏప్రిల్,25(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ సిబ్బంది కొత్తగా 40 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు, గతంలో ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కోరిక మేరకు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో మండల కేంద్రంలోని పలు వార్డులలో కొత్త స్తంభాలు



ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య పరిష్కార చర్యలు చేపట్టారు

## యాక్సిడెంట్లు మరణించిన కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిది బిక్షమయ్యగౌడ్ ఓరిగాని పరశురాములు కుటుంబానికి ఆర్థిక సాయం






జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

ఆలేరు పట్టణంలోనీ4 వార్డ్ చెందిన. గణగాని సంటయ్య మరియు మొరిగాడి పరుశరాములు నిన్న హైవేలో కారు యాక్సిడెంట్లులో మరణించినందున ఈరోజు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి కుటుంబాలను ఓదార్చి వారి కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మాజీ కో ఆప్షన్ సీస రాజేష్ గౌడ్ వార్డు అధ్యక్షుడు సీస సత్తయ్య గౌడ్ బిక్షమయ్య గౌడ్ పట్టణ అధ్యక్షుడు ఎండి గోరమియా గంగాధరి సుధీర్ పల్లె మహేష్ గౌడ్ అంబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో మృతులకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ 3 రోజుల సంతాప దినం గా ప్రకటిండం జరిగింది

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్24

ఆమేరకు వారు మేక ఈశ్వరయ్య ఆదేశాల మేరకు చింతలపూడి పట్టణం లో
కాశ్మీర్ పహల్ గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు..మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు సిట్లూరి ధర్మరాజు తాటి అప్పారావు నత్త రవి బీజేపీ నాయకులు నారాయణ మోహన్ రావు జనసేన నాయకులు గాంధీ ఏసు బాబు




బారతి సునీత లక్ష్మి కుమార్ ఆకుల మధు పూర్ణ శ్రీను తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో జై భీమ్ జై బాబు సంవిదాన్ పర్యటన ర్యాలీ..
## జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ..

జనసముద్రం న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి మండలంలోని అనాజీపురం, నందనం, నమాత్ పల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం..భువనగిరి మండలంలోని అనాజిపురం, నందనం, నమాత్ పల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఏఐసీసీ, పీసీసీ. డిసిసి పిలుపు మేరకు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగాన్ని అత్యంత పవిత్ర గ్రంథంగా భావిస్తారని అలాంటి రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తుందని, అందరికీ సమాన హక్కులను పంచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తున్నారని, ఇలాంటి తరుణంలో దేశానికి




అహింస మార్గంలో శాంతి మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుండ్లపల్లి భరత్, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లెంల జంగయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట



మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, ఎన్ ఎస్ యు ఐజిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్, బొల్లెపల్లి అశోక్, ఏషాల మురళి, కొండాపురం చంద్రమౌళి, మొలుగు లక్ష్మయ్య, నాగెల్లి సత్తయ్య, కొండాపురం బాలరాజు, జాని, వెంకటేష్, కిష్ట, రావి సురేష్ రెడ్డి, గాదే కరుణాకర్, వాసగోని సాయి, మందడి సురేష్, శానూర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సన్మానం

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరలలో ఉత్తమ ఫలితాలు సాధించిన హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి ఆంజనేయ రావు గారు పుష్ప గుచ్చములు అందించి అభినందించారు.ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణం ,పరిసర ప్రాంతాల పదవతరగతి పూర్తి చేసుకొని ఉన్నత చదువులకు మన హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీ పిల్లలను చేర్పించండి,అన్ని వసతులతో మీ పిల్లలకు చక్కని బోధన అందించి ఉత్తమ ఫలితాలతో పాటుగా ఉన్నత స్థాయిలో ఉండే విధముగా మీ పిల్లలను తీర్చిదిద్దుతాము అని ,రాబోయే రోజుల్లో ఇంకా మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా మొదటి సంవత్సరం లో ఎంపీసీ నుండి రాష్ట్రస్థాయి




మార్కులను సాధించిన ,

కే అభిరామ్ 463/470, బి.శ్రావణి 446/470 , పి .అభిరామ్443/470, ఆర్.వర్షిత 416/470 లను, బైపిసి నుండి జే మాధవి 379/440 లను సిఇసి లో పి అర్చన 386/500 అదేవిధంగా హెచ్ ఈ సి లో టి. అఖిల 400/500 లను. ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ నుండి కె సిరి చందన 879/1000, బైపిసి నుండి జార మరియం 873/1000, సి ఈ సి నుండి లక్ష్మణ్ 586/1000 మరియు హెచ్ ఈ సిhనుండి ఎం రామ్ చరణ్ 928/1000 అత్యధిక మార్కులు సాధించిన వారు, అలాగే ఒకేషనల్ మొదటి ఇయర్ టాపర్లలో ఆశిష్ కుమార్ సి టీ నుండి 395 ఆర్ అభినయ్ ఫ్రెషర్స్ నుండి389 మణికంఠ ఈ & సి టీ నుండీ 375 జస్వంత్ ఈ టి నుండి 341 ఒకేషనల్ రెండవ సంవత్సరం టాపర్స్ బి రమేష్ సి టి నుండి 792 సిహెచ్ వెంకటేశ్వర్లు నుండి896 పి అజయ్ ఈ టి & సి టి నుండీ 666 టి వెంకటేష్ ఈ టి నుండి 780అత్యధికమార్కులు సాధించిన వారు వీరందరికీ పుష్ప గుచ్చములతో అభినందించి, స్వీట్స్ అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తులసీదాసు, వాసుదేవరావు, విజేందర్ రెడ్డి, రాజశేఖర్, మల్లా రెడ్డి, సురేష్, వెంకటరమణ, మురళి మోహన్, రజిత, శైలజ, సుహాసిని, రేణుక , జ్యోతి,రజనీ,రాజేందర్, రాగమయి, రామరాజు, వనమాల గార్లు అభినందించడం జరిగింది.

## అంగన్వాడి టీచర్లకు ఆయాలకు మే నెల అంతా ఒకేసారి సెలవులు ఇవ్వాలి -సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.24)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-

అంగన్వాడీ టీచర్లకు,ఆయాలకు మే నెల అంతా ఒకేసారి సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు.గురువారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు మే నెల అంతా ఒకేసారి సెలవులు ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించి ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు,ఆయాలు గతంలో చేసిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సమ్మెల సందర్భంగా మే నెల ఒకేసారి టీచర్లకు,ఆయాలకు సెలవులు చెప్పినా మాట మార్చిందని మే నెల మాసంలో ఎండలు ఎక్కువ అంగన్వాడి సెంటర్లకు పిల్లలు రాలేని పరిస్థితిలో ఉన్నదని,అనారోగ్యాలకు గురై



పరిస్థితి ఉంటున్నదని,ఇతర ప్రభుత్వ రంగాలకు సంబంధించిన ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం జరుగుతుందని,కానీ అంగన్వాడీ టీచర్లకు ఎందుకు సెలవులు లేదని ఏళ్ల తరబడిగా గ్రామాల్లో, పట్టణాల్లోవయోవృద్ధులకు,చిన్నపిల్లలకువిద్యాబుద్ధు లు ఆహారాన్ని అందిస్తూ మాతా,శిశు,మరణాలను తగ్గిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ



టీచర్ల పట్ల ఆయాల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నదని వారు అన్నారు.

వెంటనేమే నెల అంతా టీచర్లకు,ఆయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరురామకుమారి,ఆయాలు,టీచర్లుపాల్గొన్నారు.

## రక్తదానంతో పేషంట్ల ప్రాణాలను కాపాడండి .- భద్రచాలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్.

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి



రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు మరియు పోషకాహారం అందించినారు.

అనంతరం ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉన్నది. 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా




నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ గారు సుముఖత వ్యక్తం చేసినారు.

ఈ కార్యక్రమంలో తిప్పిన సిద్దులు, డా? ఎ.చంద్ర ప్రసాద్,రొటేరియన్అబ్రహం, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పల్లంటి దేశప్ప, డా? వై. భాను ప్రసాద్,జి.భూపతిరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని భావించిన స్నేహితులు

- ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన స్నేహితుని కుమార్తె కి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు
- ఎల్లవేళలా తన స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటాం
- గౌతమి ముందు ముందు చదువుల్లో రాణించాలి
-బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24 :

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి స్నేహబంధంగా ఉదారతను చాటిన బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు రాదా (లేటు) దంపతుల ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. అయితే సైదులు కుమార్తె చేబ్రోలు గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చదువుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 తారీఖున విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. తన తండ్రి చేబ్రోలు సైదులు గతంలో తాపీ పని చేస్తూ ఉండేవాడు. అయితే కొంత ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2024 మే నెలలో తల్లి చనిపోవడం జరిగింది. ఆ తరువాత భార్య చనిపోయిన తరువాత భర్త సైదులు మనస్థాపం చెంది భార్య చనిపోయిన ఏడు నెలల వ్యవధిలోనే భర్త సైదులు కూడా చనిపోయాడు. ఏడు నెలల వ్యవధిలోని గౌతమి తల్లిదండ్రులను కోల్పోయింది. తల్లి తండ్రి లేని అనాథగా మిగిలిపోయింది. అయినా సరే తల్లి తండ్రి లేకపోయినా పట్టుదలతో బాబాయి, పిన్ని మరియు నాయనమ్మ, తాతయ్యల ప్రోత్సాహంతో చదువే లక్ష్యంగా పెట్టుకొని చదవాలని సంకల్పంతో ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చేరింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనితో తల్లి తండ్రి లేకపోయినా ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌతమిని కాలేజీ యాజమాన్యం,రావినూతల గ్రామస్తులు అభినందించారు. గౌతమి తండ్రి గతంలో కూలి పని చేసుకుంటూ స్నేహ బంధాన్ని ఎక్కువగా సంపాదించుకున్నాడు. తన తండ్రి స్నేహబంధమే నేడు తన కూతురు గౌతమికి అండగా నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన గౌతమికి తన తండ్రి సైదులు స్నేహితులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం శాలువతో సత్కరించి 30 వేల రూపాయలు చెక్కును గురువారం ఆర్థిక సహాయంగా అందించి ఉదారతను చాటారు. ఈ సందర్భంగా స్నేహితులు, బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ మాట్లాడుతూ... చిన్ననాటి నుంచి కలిసిమెలిసి తమతో పాటు పనిచేసిన చేబ్రోలు సైదులు అకాల మరణాన్నితనస్నేహబంధంజీర్ణించుకోలేకపోయామని, ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించామని అన్నారు. అందరూ కలిసి తమ స్నేహితుడి కూతురు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470మార్కులకుగాను467మార్కులుసాధించినందుకు 30 వేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు.గౌతమి తండ్రి చేబ్రోలు సైదులు తమ ప్రాణ స్నేహితుడని, స్నేహ బంధానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారని అన్నారు. గౌతమి ఇలాగే పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, చనిపోయిన తన తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, ముందు ముందు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, గౌతమి చదువుకు, తన కుటుంబానికి తన తండ్రి సైదులు స్నేహితులుగా మేము ఎల్లవేళలా అండగా ఉంటామని, తనకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో బోనకల్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ హుస్సేన్, చిరునోమూల వైస్ ప్రెసిడెంట్ నీలకంఠం రాము, మోదుగు శ్రీనివాసరావు, అవును నాగేశ్వరావు, బానోతు మురళి, తేళ్లూరి రమేష్, బోడ శ్రీనివాస్ (యోగి) ఆంగోతు సైదా, బోడా కృష్ణ , బానోతు సాయి తరుణ్, మూడవత్ శివ సాయి, శ్రీరామ్ మరియు తదితర స్నేహితులు , గౌతమీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 : డిండి : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో కాల్పులు జరిపి 28 మంది పర్యాటకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల పైషాశిక దాడికి నిరసనగా నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి,మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది.

ఈ ఉగ్రదాడిలో 28 మంది మరణించగా, అనేకమంది తీవ్ర గాయాలపాయాలైనారు.

ఈ సందర్భంగా బిజెపి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు వనం నరేందర్ రెడ్డి,బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపి,గాయాల పాలైనవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు ఉరిశిక్ష విధించాలని కోరారు.

దేశంలో ఉగ్రదాడులు పునరావృతం కాకుండా కేంద్రప్రభుత్వంకఠినమైన చట్టాలు తీసుకొచ్చి,శాంతి భద్రతలవిషయంలోఇంకాకఠినంగావ్యవహరించాలని వారన్నారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు,డిండి మాజీ ఎంపిటిసి ఏటి రాధిక,ఎలకుర్తి జైపాల్,ఎలకుర్తి రమేష్,గాయాల రాఘవేందర్, వావిళ్ళ అంజి, దండెత్కర్ శీను,సింకారు సైదా,కాసుల ద్రోణాచారి, పులిజాల రమేష్, నోముల సాయి,హనుమండ్ల శీను,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ కార్మిక శాఖలో పెండింగ్ క్లైమ్‌ల పరిష్కారానికి నూతన ఇన్చార్జ్ అధికారి నియామకం

జనసముద్రం న్యూస్ హుజురాబాద్, ఏప్రిల్ 24 హుజురాబాద్ మండల సహాయ కార్మిక అధికారి చందన నెల రోజుల పాటు సెలవులో ఉండటంతో, కార్యాలయంలో పేరుకుపోయిన పెండింగ్ క్లైమ్‌ల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ఇన్చార్జ్ అధికారిని నియమించింది. కరీంనగర్‌కు చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏఎల్‌ఓ) మహమ్మద్ రఫీ గురువారం హుజురాబాద్ సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో ఇన్చార్జ్ ఏఎల్‌ఓగా బాధ్యతలు స్వీకరించారు.

కొత్త లేబర్ కార్డులు, వివాహ కానుక, మెటర్నిటీ కానుక, సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం వంటి వివిధ కార్మిక సంక్షేమ పథకాలకు సంబంధించిన క్లైమ్‌లు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో పనిచేసిన అధికారి



సెలవులో వెళ్లడంతో ఈ పెండింగ్ మరింత పెరిగే అవకాశంఉండటంతోప్రభుత్వంవెంటనేస్పందించింది .నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రఫీకి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కధిరే రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను త్వరితగతిన పరిష్కరించడానికి నూతన అధికారి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికులకు సంబంధించిన సమస్యలు త్వరగాపరిష్కారమవుతాయని కార్మికులు ఎదురు చూస్తున్నారు.

ఇన్చార్జ్ ఏఎల్‌ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, సాధ్యమైనంత వరకు త్వరితగతిన క్లైమ్‌ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కార్మిక శాఖ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని కార్మికులు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పల్లా తిరుపతి, ఇమ్మడి చక్రపాణి, రుద్రారం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల కార్యాలయంలో ఘనంగా వివాహ వేడుకలు

## జరుపుకున్న ప్రభుత్వ పెన్షనర్లు రాధా దుర్గ శ్రీ రామచంద్ర మూర్తి దంపతులు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25

హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి మండలాలలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సంఘాలు సామాజిక దృక్పథం కలిగి ఉండటంతో పాటు పలు సామాజిక సేవలు చేయటం అలవర్చుకోవాలని మాజీ డీఈవో సీనియర్ పెన్షనర్ ఏ హనుమ రెడ్డి సూచించారు. గురువారం హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు జరిగాయి. సమావేశానికి సంఘ అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రతినెల సామూహిక జన్మదిన వేడుకలు జరపటం మంచి సంప్రదాయమని దీనివల్ల పెన్షనర్లు ఊరట చెందుతారని అన్నారు. పెన్షనర్ల సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పెన్షనర్లు ఇతోతిక సహాయం అందించాలని అలాంటప్పుడే సంఘాలు





మనుగడ సాగిస్తాయని తెలిపారు. పేద విద్యార్థులకు, వికలాంగులకు కూడా సంఘాలు ఆర్థిక సహాయం అందించడంలో ముందంజలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా 34వ వార్షిక వివాహ వేడుకలు జరుపుకున్న పెన్షనర్లు రాధా దుర్గ శ్రీరామచంద్రమూర్తిలను అభినందించారు. ముద్రలోన్‌తీసుకొనిసక్రమంగావినియోగించుకున్నందుగ్గాను ప్రధానమంత్రి నుండి ప్రశంసా పత్రం పొందిన కలువల సృజనను కూడా అభినందించారు. వీరి ఇరువురికి పెన్షనర్ల సంఘం మెమెంటోలు శాలువులతో ఘనంగా సత్కరించింది. పలువురు పెన్షనర్లు, స్నేహితులు కూడా వారిని సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్ సంఘం నాయకులు అంకతి అప్పయ్య,దేవదానం,నారప్ప రాజు వెంకటేశ్వరరావు, కొప్పుల వీరారెడ్డి, ఎం ఎస్ ఎన్ రాజు, కెవిఎన్ మూర్తి,తాటి ప్రభాకర్ రెడ్డి, మొయినుద్దీన్, కోటయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో మే1న జరిగే మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25

హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి మే1న జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలి మరియు మే 6న సూర్యాపేట జిల్లాలో జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్ల సదస్సును విజయవంతం చేయాలి ..... ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్..24/04/2025 హుజుర్ నగర్ పట్టణంలో స్థానిక ఇందిరా భవన్ లో నియోజకవర్గ వర్గ కౌన్సిల్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అధ్యక్షతన జరిగింది.... ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అలాగే హుజుర్ నగర్ నియోజకవర్గంలో మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని మరియు మే 6న సూర్యాపేట జిల్లాలో జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్ సదస్సును ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు మేడే నాడు ఎలా వ్యవహరించాలి అనే అంశంపై కార్మిక సంఘాల నాయకులకు దశ దిశ నిర్దేశం చెశారు.. కార్మికుల పండుగ రోజున గౌరవ మంత్రివర్యులు కెప్టెన్ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కార్మిక జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి. ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు మేకల నాగేశ్వరరావు. ఐ ఎన్ టి యు సి నాయకులు అమర్నాథ్ రెడ్డి. మండల అధ్యక్షులు



మేళ్ళచెరువు ముక్కంటి. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్.మాజీ ZPTC గల్ల వేంకటేశ్వర్లు. మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్.రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య. పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి. మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ. లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు గోపి.. గరిడేపల్లి మండల అధ్యక్షులువల్లపుదాసురాజు.. నియోజకవర్గ ఉపాధ్యక్షులు కోనుగంటి వెంకటరెడ్డి.. ఐ ఎన్ టి యు సి నాయకులు కత్తుల రవీందర్. రాము. ఉద్దండు. సోమగాని బాలక్రిష్ణ. తదితరులు పాల్గొన్నారు

# పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

## -తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి.షానూర్ బాబా





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్..24)జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించి,వారి ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జమ్మూ కాశ్మీర్ పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ దేశప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు.మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు చెన్నయ్య,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులుమద్దుకూరి వెంకట్ రావు మృతిపట్ల సంతాపం తెలిపిన కాంగ్రెస్ నేతలు &మిత్రులు.

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు మద్దుకూరి వెంకట్రావు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల కాంగ్రెస్ నేతలు, వెంకట్రావు మిత్రులు సంతాపం వ్యక్తం చేశారు



తుది వీడ్కోలు పలికేందుకు వెంకట్రావు పార్థివ దేహాన్నిసందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్య చంద్రరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్ , మాజి సర్పంచ్ వర్షా శివ రామకృష్ణ , మాజి ఉప సర్పంచ్ బోరం మనేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు శ్రీనివాస చారి, మాజి ఉప సర్పంచ్ జంపన్న, సీనియర్ నాయకులు కుర్సాం పాపారావు, మరియు నాగరాజు మొదలగువారు పార్థివ దేహాన్ని సందర్శించి

వెంకట్రావు మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని. వారి సేవలను ఎప్పటికీ మరవలేం అంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునీ ప్రార్థిస్తున్నా మని తెలిపారు. మద్దుకూరి. వెంకట్రావు అకాల మరణం పట్ల ఆయన మిత్రులు రామా వజ్జల. రవికుమార్, కల్లూరి శ్రీనివాస రావు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీ స్వర్ణగిరి దేవాలయానికి విరాళం అందజేసిన జడల యశిల్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.24)
జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని శ్రీ స్వర్ణగిరి దేవాలయానికి విరాళంగా రూ.116000/- ఒక లక్ష పదహారు వేల రూపాయలు దేవాలయానికి అందజేశారు.




శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కుటుంబసమేతంగా దర్శించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు మూలే నాగేంద్రబాబు,యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు,సురేష్, లింగస్వామి,భాను సిలివేరు సదీప్,గోపి రంజిత్, గణేష్,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ మహోత్సవం





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.24)జనసముద్రం న్యూస్
పోచారం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ దంపతుల కుమార్తె తరిణి నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం అన్నోజిగూడ తులిప్స్ హోటల్ లో ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్,పోచారం మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి కాశయ్య,నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి,నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,పోలగొని రాజేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,రేసు లక్ష్మారెడ్డి,డాక్టర్ మీసాల మల్లేష్,మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్,మీసాల అరుణ్ కుమార్,మేకలదాస్,గుజ్జుకుంటనరసింహ,నర్రిశ్రీశైలం, బర్లరాధాకృష్ణముదిరాజ్,మోత్కుపల్లిశ్రీనివాస్,సుధాకర్,అయోధ్య రామయ్య,మీసాల రాజేష్,కుటుంబ సభ్యులు, మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేద్దాం



- బీఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచన మేరకు గ్రామ గ్రామాన రజతోత్సవ సభ గోడపత్రికలను విడుదల చేసిన నేతలు.

వెల్దండ,ఏప్రిల్, 25(జనసముద్రం న్యూస్)
ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్ కోరారు. గురువారం అన్ని గ్రామాల్లోకి పోస్టర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కేటీఆర్ పిలుపుమేరకు అన్ని గ్రామాల్లో పార్టీ దిమ్మెలు ఏర్పాటుచేసి టిఆర్ఎస్ జండాలు ఆవిష్కరించనున్నట్లు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి మైసయ్య, టిఆర్ఎస్ నాయకులు నాగయ్య,శ్రీను,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24 : డిండి :
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బల్మూరి లక్ష్మయ్య-చంద్రమ్మ కుమారుడి వివాహ వేడుకలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.ఆయన వెంట డిండి పట్టణ పార్టీ అధ్యక్షులు గిరామోని శ్రీను,పార్టీ సీనియర్ నాయకులు పున్న లింగమయ్య,పీర్ మహమ్మద్, పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండీ రషీద్,బిఆర్ఎస్వి డిండి మండలాధ్యక్షులు గుర్రం సురేష్, కాసుల ఐలేష్ చారి,గొడుగు శ్రీశైలం,కటికర్ల కరుణాకర్,జంతుక రేణయ్య, బికుమాండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభోత్సవానికి హాజరైన తుంగతుర్తి రవి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.23) జనసముద్రం న్యూస్
పీర్జాదిగూడలో నూతనంగా ప్రారంభమైన వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.యాజమాన్యం నవీన్ మరియు రమేష్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఉత్సాహంతో ప్రారంభించిన ప్రతి కార్యం విజయవంతమవుతుంది.నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటూ ముందుకు సాగితే,ఏ వ్యాపారమైనా శీఘ్రంగా అభివృద్ధి చెందగలదు అని తెలిపారు.
వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ సంస్థ పీర్జాదిగూడలో విశిష్టమైన గుర్తింపు పొందాలని,వ్యాపార రంగంలో వేగంగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యాజమాన్యం సభ్యులు,వారి కుటుంబ సభ్యులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద బీమా చెక్కు అందజేత

జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 24:
గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్త ధరావత్ శ్రీధర్ ప్రమాదంలో చనిపోవడంతో ప్రమాద బీమా చెక్కు రెండు లక్షల రూపాయలను చెన్నూరు మాజీఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు, భారత రాష్ట్ర సమితి చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ గురువారం రోజున బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని భావించి ప్రతి ఒక్క కార్యకర్తకు ఇన్సూరెన్స్ వర్తింపజేసినట్టు తద్వారా బాధిత కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కలగూర రాజ్ కుమార్, భూక్య రాజకుమార్, దాసరి మధునయ్య, గుడిమళ్ల వెంకటేశ్వర్లు, దుర్గం లాజర్, దాసరి మణిదీప్, సుంకరి గోపాల్, రమేష్ గౌడ్, ఆత్కూరి రాము, భూక్య రాజు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు.

## జమ్మికుంటలో జోరుగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా.



జనసముద్రం న్యూస్ జమ్మికుంట
(టౌన్) ప్రతినిధి:24 ఏప్రిల్
తేదీ: 24- 4- 2025 రోజున ఫిర్యాది తన సిబ్బందితో టౌన్ పెట్రోలింగ్ చేస్తూ ఉండగా జమ్మికుంట లో గల పోలీస్ క్వాటర్స్ దగ్గరికి చేరుకోగానే ప్రతివాది అయిన దుగ్యాల శ్రీకాంత్ తండ్రి: సమ్మయ్య వయస్సు: 28 కులము: ఎరుకల గ్రామం: విలాసాగర్ అను అతను ఇసుకను అక్రమంగా తన ట్రాక్టర్ నెంబర్ అయిన AP-15-AC-1829 లో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ ఉండగా పట్టుకొని దుగ్యాల శ్రీకాంత్ పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట టౌన్ సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

# పర్యాటకులను మతం అడిగి చంపడం మరీ ఘోరం

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
మహబూబాబాద్ జిల్లా సరైన భద్రత కల్పించని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే భాద్యత.
ఈఘటన దేశ సార్వభౌమత్వానికి,రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడ్డలిపెట్టు
కుల,మత,ప్రాంత,వర్గ విభేదాలు మరచి భారతీయులంతా ఉగ్రదాడి ని ఖండించాలి.
కాశ్మీర్ లోని పహల్గాం సమీపంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడి అత్యంత అనాగరిక అమానుష చర్యగా బార్ అసోసియేషన్ అభివర్ణించారు.
ఈ ఘటనపై బార్ అసోసియేషన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన పర్యాటకుల పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం నాడు జిల్లా కోర్టు నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ మీదుగా నల్ల నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా బయలుదేరి నెహ్రూ సెంటర్ నుండి ముత్యాలమ్మ గుడి వరకు నిరసన తెలిపారు.కశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడికి ఆ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలని కేవలం మతం ఆధారంగా ఇలాంటి ఉగ్రదాడులు జరగడం అక్కడున్న విపత్కర పరిస్థితులను కళ్ళ కట్టినట్టు తెలియజేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కనికరమన్నదే లేకుండా విచక్షణ మరచి నర మేధాన్ని కొనసాగించిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని,నిస్సహాయులైన వారిపై ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రమూక విచక్షణా రహితంగా బుల్లెట్ల వర్షం కురిపించి ప్రాణాలు తియ్యడం దుర్మార్గం అని ఆగ్రహించారు.గతంలో 2000 సంవత్సరంలో బిల్ క్లింటన్ భారత పర్యటన సమయంలో కూడా ఇదే తరహా ఘటనలో 36మంది సిక్కులను కాల్చి చంపారనన్నారు.
మళ్ళీ ఇప్పుడు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇక్కడున్న సందర్భంలోనే ముష్కర దాడి జరగడం గమనార్హం,వేర్పాటువాద శక్తులను పెంచిపోషిస్తున్న రాజకీయ పార్టీలు ఈ ఘటనపై
కశ్మీర్ లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయంటూ కేంద్రం చేస్తున్న ప్రకటనలు భూటకమని ఈఘటన ద్వారా తేటతెల్లమైందని,ఉగ్రదావాదులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ దాడి భారతదేశ సార్వభౌమత్వానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తికి గొడ్డలిపెట్టని,ప్రతీ భారతీయుడు ఈసంఘటనను ముక్తకంఠంతో వ్యతిరేకించి భారతీయులమంతా ఒకటే అనే నినాదాన్ని తీవ్రవాదులకు,సరిహద్దు దేశాలకు వినిపించాలని పిలుపునిచ్చారు.
ఈ తరహ దాడులు ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు,దేశాన్ని విచ్ఛిన్నంచేసేందుకు చేసే పిరికిపంద చర్యగా పేర్కొన్నారు.ఏదేమైనా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో దేశం ఐక్యంగా సోదరభావంతో ముందుకెళ్లాలన్నారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, తుంపిల్ల సత్యనారాయణ, చిలకమారి వెంకటేశ్వర్లు,కాసాని మౌనిక, రాజమణి,డేగల సత్యనారాయణ,రామకృష్ణ, మామిడాల సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, కమల్‌కుమార్,వెంకటస్వామి,కొంపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మరిన కల్వర్ట్ ఇరు వైపులా అప్రోచ్ చేయాలని ఫిర్యాదుతో స్పందించిన నగర పాలక సంస్థ అధికారులు

## అధికార యంత్రాంగనికి కృతజ్ఞతలు తెలిపిన మద్దెల దినేష్





జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 24
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
గోదావరిఖని 5ఇన్క్లైన్ సెంటర్లో ప్రమాదకారంగా కల్వర్ట్ ఉంది నూతనంగా నిర్మించిన కల్వర్ట్ ఇరు వైపుల సిసి అప్రోచ్ రోడ్డు సమానంగా వేయాలని వాహనాలు ప్రమాదలకు గురైతున్నయని రామగుండం నగర పాలక సంస్థ అధికారులకు ఇంచార్జి కమిషనర్ కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లండంతో స్పందించిన ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ కి అధికారులు ఎస్ఈ అండ్ ఈఈ శివానంద్, రామన్ వచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండ వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారి చేసారని, అలాగే సైడ్ వాల్స్ నిర్మించాలని కోరడం జరిగిందని తదనంతరం పనులు ప్రరభించడం పట్ల వాహనదారులు మరియు 33వ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.
అధికార యంత్రాంగనికి మద్దెల దినేష్ కృతజ్ఞతలు తెలిపారు.
అలాగే కొంత మంది అధికార పార్టీ నేతలకు సంబంధం లేకున్నా అధికారులతో వచ్చి మేమే పనులుచేపిస్తున్నామనిఅతి ఉత్సాహం ప్రదర్శించడం కొంత మంది అధికారులె అధికార పార్టీ నేతలను పిలిపించుకుంటున్నారని ఆ పద్ధతి మానుకోవాలని లేనియడల అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటారని వారిని హెచ్చరించారు.
ఇక కొంతమంది మాజి కార్పొరేటర్లు అయితే మేమే ఇంకా కర్పొరేటర్లం అని భ్రమపడుతున్నారని వారిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.

# ఆదివాసి సేంద్రియ మామిడిపండ్ల స్టాల్ ను ప్రారంభించిన

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా, సహజంగా పండించినటువంటి మామిడి పండ్లను తినడం వలన ఇటు ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతో పాటు, పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పేర్కొన్నారు.
గురువారం ఉట్నూర్ లో రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులైన ఆదివాసి రైతులు ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి ఆర్గానిక్ మామిడిపండ్ల స్టోర్ ని ప్రాజెక్ట్ అధికారి మరియు స్థానిక శాసనసభ్యుల తో కలిసి ప్రారంభించారు.
ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త మాట్లాడుతూ కాల్షియం కార్బైడ్ రసాయన మందుని పండ్లను మాగ పెట్టడానికి వాడినట్లయితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, అటువంటి రసాయనాలనుఏవ్యాపారస్తులుకూడావినియోగించవద్దని సూచించారు.
రైతులు తాజాగా పండించినటువంటి ఈ సేంద్రియ మామిడిపండ్లనువినియోగదారులుఉపయోగించుకోవాలని కోరారు.
గిరిజన, ఆదివాసీ రైతులకు కావలసిన సహాయ సహకారాలు ఐటీడీఎ అందిస్తామని, సాంకేతిక సలహాలు ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్ అందజేస్తారని, రైతులకు కావలసినటువంటి శిక్షణ కార్యక్రమాలు ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు మాట్లాడుతూ రైతులు పండించే ఈ సేంద్రియ మామిడి పండ్లు ఎప్పుడూ తాజాగా ఉంటాయని, రుచిగా ఉంటాయని, ఎలాంటి రసాయనాలు, పురుగు మందులు లేకుండా పండించారని ఈ ఆదివాసీ రైతులందరికీ తోడుగా ఉండాలని పేర్కొన్నారు. అవసరమైతే ఈ మామిడి పండ్లను రాష్ట్రస్థాయిలోని ప్రముఖులకు, క్యాబినెట్ మంత్రులకు, తోటి శాసనసభ్యులకు తన సొంత ఖర్చులతో ఖరీదు చేసి పంపిస్తా అని, తద్వారా ఉట్నూరు ప్రాంతం యొక్క మామిడిపండ్ల యొక్క ప్రాముఖ్యతను వారి అందరికీ తెలియజేస్తానని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి సందీప్ కుమార్, నాబార్డు జిల్లా మేనేజర్ అబ్దుల్ రావూఫ్, సిపిఫ్ సంస్థ అధికారి సత్యనారాయణ, సీఈఓ న్యాను, తిరుమలేష్, ఎఫ్ పి ఓ రైతులు అర్క ఉమేష్, జాకు పటేల్, ఉద్యాన విభాగ సిబ్బంది అర్పిత, సాయి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుతో ఇల్లు కూలిన కుటుంబాన్ని పరామర్శించిన తంగళ్ళపల్లి రమేష్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 24:
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రకృతి విపత్తుతో గాలి బీభత్సంతో గోపాల్పూర్ గ్రామానికి చెందిన శీలం రాజయ్య లక్ష్మి ఇల్లు మొత్తం కూలిపోవడంతో రోడ్డున పడే పరిస్థితి నెలకొంది ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ కి తెలియజేయడంతో గురువారం రోజు గోపాల్పూర్ గ్రామానికి చేరుకొని ఇల్లు కూలిపోయిన బాధితులను పరిస్థితిని వీక్షించడం జరిగింది ఇల్లు మొత్తం ధ్వంసం కావడంతో నిరుపేద కుటుంబమైన శీలం రాజయ్య లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సాయం కింద కొంత డబ్బులు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీతంతో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రభుత్వం మండల అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో వారి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం సాయం అందించే విధంగా ఆర్థిక సాయం అందించే విధంగా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ . ఎల్కతుర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి. స్థానిక నాయకులు కార్యకర్తలు సందీప్ మనోజ్ సురేష్ రాకేష్ రాము మణికిరణ్. ప్రణీత్. తదితరులు పాల్గొన్నారు

# అర్జీదారులకు సత్వర పరిష్కారం చూపాలి

**- అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదు**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





చిన్నమండెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24:- అధికారులు అర్జీదారులకు సత్వర పరిష్కారం చూపి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
గురువారంచిన్నమండెంమండలం,బోరెడ్డిగారిపల్లెలో నితమనివాసంనందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాలకు వస్తుంటారని ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులు అప్పటికప్పుడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. గతంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించడం జరుగుతుందన్నారు.
అధికారులు ప్రజలనుకార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండాఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## డిండి ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24: డిండి :- 2025-2026 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాలల ప్రవేశపరీక్షలో భాగంగా నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని 6వ తరగతికి100సీట్లకు,7,8,9,10తరగతులలో మిగిలిన సీట్లకు ఈ నెల 27 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 21న విద్యాశాఖ హాల్ టికేట్లను ఆన్లైన్లో పొందుపరిచారని,డౌన్లోడ్ చేసుకోవాలని విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు సూచించారు.27న 6వ తరగతి విద్యార్థులకు ఉదయం10 గంటల నుండి12 గంటల వరకు 7,8,9,10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.సందేహాలకు9490696989 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## 10 వ తరగతి ఫలితలలో
### శ్రీ చైతన్య హై స్కూల్ నుంచి



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 24
594/600 మార్కులు సాధించి చింతలపూడి మండల స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకొన్న విస్సంపల్లి హర్షిత రాణి డీఈవో బాబురావు ని అభినందించిన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు హై స్కూల్ యాజమాన్యం, తల్లితండ్రులు






# కర్రెగుట్టలు చుట్టుముట్టిన భద్రత బలగాలు
## - అడవుల్లోకి వెళ్లొద్దని పోలీసుల హెచ్చరికలు



జనసముద్రం న్యూస్ వెంకటాపురం ఏప్రిల్ 24: ఆపరేషన్ కగార్ పేరుతో గత మూడు రోజులుగా భద్రతా బలగాలు కర్రెగుట్టను చుట్టుముట్టాయి. సుమారు 250 కిలోమీటర్ల పైగా విస్తరించి ఉన్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో తలదాచుకున్నారని ఇంటెలిజెన్స్ సమాచారంతో భద్రత బలగాలు పెద్ద సంఖ్యలో అడవిని జల్లెడ పడుతున్నాయి. ఈ మేరకు ములుగు జిల్లా వెంకటాపురం, మండల కేంద్రంలోని హెలిపాడ్ లొ హెలికాప్టర్లు దిగి కర్రెగుట్టలలో రేయింబవళ్లు కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిళ్లు, మెడిసిన్లు హెలికాప్టర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్టు సమాచారం. ఒకపక్క హెలికాప్టర్లు, మరోపక్క పోలీసు బలగాలతో వెంకటాపురం, వాజేడు, చర్ల ప్రాంతాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నా రు. ఏజెన్సీలో హై అలర్ట్ కొనసాగుతుండగా అడవుల్లోకి ఎవరు వెళ్లొద్దని హెచ్చరికలను పోలీసులు జారీ చేస్తున్నారు.

## మహిళా ఎ.యస్.ఐ.కి అరుదైన గౌరవం.
### ఎసిపి శ్రీనివాస్ జీ చేతుల మీదుగా మహిళా ఎ.ఎస్.ఐ. కి ఘన సన్మానం.



జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్)ప్రతినిధి: 24 ఏప్రిల్
తేదీ: 11- 4- 2025 నుండి 15 4 2025 వరకు కేరళ రాష్ట్రంలో జరిగినది ఆల్ ఇండియా ఫస్ట్ పోలీస్ టెన్నిస్ అండ్ బ్యాడ్మింటన్ గేమ్స్ లో జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉమెన్ ఎ.ఎస్. ఐ. గా విధులు నిర్వహిస్తున్న పల్లి ఉమారాణి గారు పాల్గొని టెన్నిస్ లో 1.డబుల్స్ విభాగంలో కంచు పథకాన్ని(Bronze) మరియు 2. మిక్స్ డబుల్ స్లో కంచు పథకాన్ని(Bronze) సాధించి జాతీయస్థాయిలో మన రాష్ట్ర పేరుని నిలబెట్టిన మహిళ ఏఎస్ఐ గారిని హుజురాబాద్ డివిజన్ ఎసిపి అయిన శ్రీనివాస్ జి ఈరోజు తన కార్యాలయానికి పిలిపించి అభినందించడం జరిగింది.
ఈ సన్మాన కార్యక్రమం లో జమ్మికుంట టౌన్ సి.ఐ.వరంగంటి రవి పాల్గొన్నారు.

## ఆగ్రో వెంకటరమణ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన మంత్రి
### ఓబుల్ రెడ్డిగారిపల్లెలో మంత్రికి పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించిన ప్రజలు





రామాపురం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24:- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం, ఓబుల్ రెడ్డిగారి పల్లెలోనీ ఆగ్ర వెంకటరమణ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లడం జరిగింది.
దీంతో ఓబుల్ రెడ్డిగారిపల్లెలోని గ్రామ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలుఅక్కడికక్కడే పరిష్కరించారు.
బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడంతో ఓబుల్ రెడ్డి గారిపల్లె ప్రజలు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలి
### లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లిలో కాశ్మీర్ పహల్గామ ప్రాంతంలో అత్యంత దారుణంగా జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వారికోసం కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా మతాలకతీతంగా ప్రజలందరూ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు ఉగ్రవాదం నశించాలి, దేశ ఐక్యతకు ప్రతిఒక్కరు పాటుపడాలి అంటూ నినాదాలు చేశారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయభాస్కర్, బి. జె. పి. క్రిష్ణ, నలంద స్కూల్ కార్సపాడెంట్ బాలసుబ్రమణ్యం P.V.రమణయ్య,పఠాన్ సాదుల్ల, శ్రీనివాసులు బసయ్య, పురుషోత్తం, ఏ టు జెడ్ ,విశ్వనాధం,సుబ్రహ్మణ్యాఆ చారి, అమిర్ బాష, సుబ్బయ్య, గంటా వెంకటకృష్ణ బాబా ఫకృద్ధిన్, వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, రజ్జుఖాన్, రామాంజనేయులు, భాస్కర్, వేణు, నాని మొదలగువారు పాల్గొన్నారు,

## పహల్గామ్ ఉగ్ర దాడి కి నిరసనగా జనసేన ర్యాలీ



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 24 ఏప్రిల్ 25: పహల్గామ్ ఉగ్ర దాడి కి నిరసనగా మదనపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జనసేన పిలుపుమేరకు పార్టీలకతీతంగా మరియు కులాలకతీతంగా ప్రజలు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ర్యాలీలో పాల్గొన్న చిన్న పెద్ద అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించారు. దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరుకున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram